ఆదివారం 1 నవంబర్ 2026 పేజీలు : 8

గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సేవలు అభినందనీయం

గులాబీ దళంలో కొత్త జోష్

భార్గవ్ దేశ్‌పాండే చేరిక తో ఆదిలాబాద్ బీఆర్ఎస్‌లో నూతన ఉత్సాహం..

పార్టీలోకి మరికొందరి చేరిక లతో మారుతున్న రాజకీయ సమీకరణాలు

నేడుఆదిలాబాద్‌కు కేటీఆర్ రాకతో శ్రేణుల్లో సందడి...

మాజీ మంత్రి జోగు రామన్న అనుభవం...యువ నాయకత్వంతో ముందుకు....

రానున్న ఎన్నికల వరకు పా ర్టీ బలోపేతంపై గులాబీ నేత ల దృష్టి...

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో గులాబీ పార్టీ మరోసారి చర్చనీయాంశంగా మారుతోంది. కొంతకాలంగా రాజకీయ పరిణామాల నేపథ్యంలో స్థబ్దంగా కనిపించిన భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణుల్లో తాజాగా కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ముఖ్యంగా మాజీ డిసిసి అద్య క్షుడు, సీనియర్ కాంగ్రెస్ పా ర్టీ నాయకుడు భార్గవ్ దేశ్ పాండే రాజకీయ కార్యకలా పాలు, పార్టీలోకి మరికొందరి చేరికలు, ఆదివారం బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్య క్షుడు కేటీఆర్ ఆదిలాబాద్‌కు రానున్న నేప థ్యంలో జిల్లా రాజకీయ వర్గాల్లో ఆసక్తి కరచర్చ సాగుతోంది.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవాలి

కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): ప్రజల సంక్షేమం, జిల్లా అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం జరగకుండా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం మంచిర్యాలలో రూ.129.25 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రిని, అదనంగా రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తోందని తెలిపారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో పిలుపు...

నిర్మల్, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, నిర్మల్ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై లైంగిక నేరాల నిరోధం మరియు బాలల భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమాన్ని సోన్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టడం, బాలల హక్కులను పరిరక్షించడం, బాల్యవివాహాల నిరోధం, బాలలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం వంటి అంశాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రసంగించిన వ్యక్తులు, బాలలపై లైంగిక నేరాల నిరోధానికి ఫోక్సో చట్టం--2012 కీలకమైనదని పేర్కొన్నారు. పిల్లలపై ఏదైనా నేరం జరిగినట్లు తెలిసినప్పుడు చట్టప్రకారం సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, బాధిత పిల్లల గోప్యతను కాపాడాలని సూచించారు.బాధిత పిల్లలకు అవసరమైన రక్షణ, కౌన్సెలింగ్, న్యాయ సహాయం అందించడంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పిల్లల సమస్యలను గుర్తించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.ప్రతి బాలుడు, ప్రతి బాలిక భయం లేకుండా, వేధింపులకు దూరంగా, గౌరవంగా జీవించే సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి బి .నిఖిత మేడం గారు, సోన్ ఎస్సై.కె .గోపి, ఇతర శాఖల ప్రతినిధులు మరియు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, నిర్మల్...

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగించాలి

సోన్,అక్టోబర్31(ప్రజా జ్యోతి): సోన్ మండల కేంద్రంలో ఘనంగా ఉక్కుమనిషి జయంతి వేడుకలను శనివారం రోజున నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, సమగ్రతకు విశేష కృషి చేసిన ఉక్కుమనిషి, భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. దేశా ఐక్యత కోసం పటేల్ చేసిన సేవలను స్వాతంత్రానంతరం సంస్థానాల విలీనంలో పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సోన్ మండల బిజెపి అధ్యక్షుడు మార గంగారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మేడి సమ్మె రాజు, లింగ గౌడ్, సరికిల గంగన్న, హరీష్ రెడ్డి, సర్పంచులు నరేష్ విలాస్ గంగాధర్ నాయకులు ముత్కపల్లి నరేష్, మల్లేష్,నవీన్, గడ్డం నరసయ్య, రాజేశ్వర్, అమృత్, వెంకట్, నరసయ్య, పోశెట్టి, సత్యం,లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవం

సోనాల, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):సోనాల మండల కేంద్రంలో ఏఐటీయూసీ 107 వ ఆవిర్భావ దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కొండమడుగు శంకర్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు బర్కుంటి చిన్నయ్య, అంగునూరి ఆశన్న, చెట్లపల్లి లక్ష్మణ్, గొర్రె సాయి అశోక్, బోరిగాపు రాజారాం, బత్తుల రాము, రామ్మూర్తి మోహితే విశాల్, మరియు హమాలీ సంఘం, ఆటో యూనియన్, ట్రాక్టర్ యూనియన్ కార్మికులు పాల్గొనడం జరిగింది.

అడవి పందుల బీభత్సం.. చేతికొచ్చిన పత్తి పంట నేలమట్టం!

--కుప్టి శివారులో రైతుకు తీవ్ర నష్టం..

రాత్రికి రాత్రే ధ్వంసమైన పంట

--మూడు ఎకరాల సాగులో 1 ఎకరం 30 గుంటల పత్తి పంటకు నష్టం

--నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకోలు

నేరడిగొండ, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): అడవి పందుల దాడితో చేతికొచ్చిన పత్తి పంట నేలమట్టమై రైతు కుటుంబం తీవ్ర ఆవేదనలో మునిగిపోయింది. పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఎన్నో ఆశలతో సాగు చేసిన రైతుకు అడవి పందుల రూపంలో తీరని నష్టం ఎదురైంది. మండలంలోని కుప్టి గ్రామ శివారులో శుక్రవారం రాత్రి అడవి పందుల గుంపు పత్తి పొలంలోకి చొరబడి పంటను పూర్తిగా ధ్వంసం చేశాయి.కుమారి గ్రామానికి చెందిన రైతు నందడెపు రాజు తనకున్న మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో పత్తి పంట సాగు చేశాడు. పెట్టుబడులు పెట్టి, అప్పులు చేసి ఎంతో శ్రమతో పంటను పెంచుకున్నాడు. పంట ఏపుగా పెరిగి పత్తి తీత దశకు చేరుకోవడంతో ఈ ఏడాది మంచి దిగుబడి వస్తుందని ఆశించాడు. ఇంతలోనే శుక్రవారం రాత్రి పొలంలోకి ప్రవేశించిన అడవి పందుల గుంపు బీభత్సం సృష్టించింది. దాదాపు 1 ఎకరం 30 గుంటల విస్తీర్ణంలో ఉన్న పత్తి పంటను తొక్కి పడేసి పూర్తిగా నాశనం చేశాయి.కళ్లముందే పంట ధ్వంసం కావడంతో రైతు రాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికే సాగు కోసం పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి, అప్పులు చేసిన తరుణంలో పంట నష్టపోవడంతో కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని వాపోతున్నాడు.

అధికారుల పరిశీలన కోసం ఎదురుచూపులు

అడవి పందుల బెడదతో పంటలు నష్టపోతున్నా తమకు రక్షణ లేకుండా పోతోందని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అటవీ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి ధ్వంసమైన పత్తి పొలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు. పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి, బాధిత రైతు నందడెపు రాజుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా జాతీయ ఏక్తా దివస్ వేడుకలు

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా

శ్రీ సాయి హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ

వెల్మల్ బొప్పారం, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి): మండలంలోని వెల్మల్ బొప్పారం గ్రామంలో గల శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఏక్తా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాలతో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి జాతీయ ఐక్యత, సమగ్రత సందేశాన్ని చాటారు. ఈ ర్యాలీలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఏక్తా దివస్ ప్రాముఖ్యతపై ప్రసంగాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర, దేశ సమైక్యత, జాతీయ సమగ్రత, ఐకమత్యం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఐక్యత అంటే ఏమిటి, భిన్నత్వంలో ఏకత్వం ఎందుకు అవసరం, దేశ అభివృద్ధికి ఐకమత్యం ఎలా దోహదపడుతుంది అనే విషయాలను చక్కగా వివరించారు.కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యతాభావం మరియు జాతీయ సమగ్రత పట్ల అవగాహన పెంపొందించారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

నేరడిగొండలో ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ వేడుకలు

నేరడిగొండ, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్మికుల సమక్షంలో ఏఐటీయూసీ ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. దేశ కార్మిక వర్గ హక్కుల సాధన కోసం సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఏఐటీయూసీ, కార్మిక ఉద్యమాల్లో ఎల్లప్పుడూ కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, సామాజిక భద్రతతో పాటు సమాన పనికి సమాన వేతనం సాధించడమే ధ్యేయంగా నిరంతరం పోరాటాలు సాగిస్తోందని తెలిపారు.కార్మికుల ఐక్యతే సంఘానికి అసలైన బలమని, తమ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి కార్మికుడు సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక చట్టాలు, హక్కులను కాపాడుకోవడానికి మరింత ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, వివిధ రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తాము ప్రకటించిన వ్యక్తి హిందూ ఉత్సవ సమితి

అధ్యక్షునిగా కొనసాగుతారు ప్రెస్మీట్లో మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ వెల్లడి

ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడిగా తాము ప్రకటించిన వ్యక్తి మంత్రరాజ్యం సురేష్ కొనసాగుతారని పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ అన్నారు శనివారం సాయంత్రం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొన్ని రోజులుగా ఉత్సవ సమితి పై వివిధ రకాల ప్రకటనలు ఆరోపణలు వస్తున్న ధర్మీల వీటన్నింటినీ ఖండిస్తూ తాము గతంలో శివ సాయి జంగల్ హనుమాన్ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో రెండు వి డీసీల అధ్యక్షులతోపాటు పలువురు పట్టణ నాయకుల సమక్షంలో గతంలో ఉత్సవాలు సందర్భంగా వ్యక్తి పనితీరుకు లెక్కల లావాదేవీలు చూపిన విధానాలకు సంతృప్తి పడి తిరిగి ఆయననే ప్రకటించామని దీనికి కట్టుబడి ఉన్నామన్నారు అనాదిగా వస్తున్న గ్రామ పంచాయతీగా ఉన్న సందర్భంలో సర్పంచ్ ప్రథమ పౌరుడిగా, ప్రస్తుతం మున్సిపల్గా ఏర్పడిన సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో గత మున్సిపల్ చైర్మన్ ఆనవాయితీగా నడుస్తున్న విధంగానే తాము కూడా పట్టణ అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రథమ వ్యక్తిగా తాము సురేష్ ను అధ్యక్షులుగాప్రకటిస్తున్నామని దీంట్లో ఎలాంటి మార్పులు చేర్పులు లేవని అధ్యక్ష ప్రకటన జరిగిపోయిందని తిరిగి పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొని త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి అందరి సమక్షంలో పూర్తి చేస్తామని చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్, తిమ్మాపూర్ల విడిసి అధ్యక్షులు సతీష్ రావు దేశ్పాండే బిసి రాజన్నలు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చైర్మన్ ప్రకటించిన దాన్ని తాము ఆమోదిస్తున్నామని విలేకరులతో తెలిపారు ఎవరు పిలిస్తే అభివృద్ధి కోసం ఆసమావేశాల కు పోయిన మాట వాస్తవమేనని ప్రథమ పౌరురాలుగా చైర్మన్ చేసిన విధానానికి కట్టుబడి ఉంటామని అన్నారు భవిష్యత్తులో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి హిందూ సంఘటితానికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు

ఏఐటీయూసీ 107వ ఆవిర్భావం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు.

భూక్య రమేష్ జండా ఆవిష్కరణ

ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)1920 అక్టోబర్ 31నముంబై మహానగరంలో లాలా లజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్, నారాయణ మల్హార్ జోషి, దివాన్ చామన్ లాల్, జోసెఫ్ బాప్టిస్టా నాయకత్వాన ఏఐటీయూసీ స్థాపించబడి అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ దేశ స్వాతంత్ర పోరాటంలోను, అనేక సంస్థల్లో జరిగిన పోరాటంలోను కార్మిక లోకాన్ని ఏకం చేసి కదిలించింది. నూట ఐదేళ్ళ సుదీర్ఘ పోరాటంలో శ్రామిక, కార్మిక వర్గానికి ఏఐటీయూసీ భరోసాగా నిలిచింది, కార్మికుల పక్షాన ఏఐటీయూసీ చేపట్టిన పోరాట ఉద్యమాలతోనే అనేక హక్కులు సాధించబడ్డాయని, కార్మిక శ్రేయస్సు కోసం, స్వాతంత్ర్యం కోసం వీరోచిత పోరాటాలు సాగించిన చరిత్ర ఏఐటీయూసీ కి మాత్రమే ఉంది. 20 గంటలు పనిని 8 గంటలకు తగ్గించాలని, వారంలో ఒకరోజు సెలవు దినంగా ప్రకటించాలని పోరాటం చేసింది. చికాగో నగరంలో చిందించిన ఎర్రటి రక్తంతో ప్రపంచ కార్మికులారా ఏకంకండిలి అని పిలుపునిచ్చింది. కార్మికుల హక్కుల సాధనకు అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన సంఘం భారతదేశంలోనే మొట్టమొదటి సంఘం ఏఐటీయూసీ అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలలో కార్మికుల హక్కులకై పోరాటం చేసిందని అన్నారు పాలక ప్రభుత్వాల తీరుతో రైల్వే, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ బ్యాంకు, రక్షణ రంగాలు ప్రైవేటు పరం అయ్యాయి. పాలకుల తీరుతో పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారు. ఎన్నో త్యాగాలతో, పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాసే ప్రయత్నం చేస్తున్నాయని, ఆ చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు ఏఐటీయూసీ నాయకత్వంలో పోరాటాలు చేపట్టాలి. పాలకవర్గాలు ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా చేసి కార్మిక హక్కులను హరిస్తున్నారు. కార్మిక హక్కులను, చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మారుస్తున్న ప్రభుత్వాలపై పోరును మరింత ఉధృతం చేయాలన్నారు కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, అసంఘటిత కార్మికుల భద్రత, సామాజిక న్యాయం కోసం, కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా పోరాడుతూ పాలకులు అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమ బాట పట్టాలని తెలుపుతూ కార్మిక శ్రేణులకు నాయకత్వానికి మరొకసారి ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ కార్మిక లోకానికి విప్లవ జేజేలు కార్మిక పోరాటాలు వర్ధిల్లాలి జిందాబాద్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు భీమేష్. మండల అధ్యక్షులు పిల్లి రమేష్ జగన్ గంగన్న నాగన్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజన డిగ్రీ కళాశాలలో ఘనంగా ఏకతా దివస్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి) గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలుర) బో ధ్ ఏ అదిలాబాద్ డిగ్రీ కళా శాలలో 32 (టీ) తెలంగాణ బెటాలియన్ అదిలాబాద్ యొక్క ఆదేశా నుసారం " రాష్ట్ర ఏకతా దివాస్" "నేష నల్ యూనిటీ డే"లో భాగంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని కళాశాల లెఫ్టినెంట్ పుట్ట లక్ష్మణ్, ఎన్సిసి ఆఫీసర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ముంతాజ్ బేగం, కళాశాల అధ్యాపకులు ఎస్ రామ కృష్ణ, కే సునీల్, వి గణేష్ సురేష్ యాదవ్, పిడి శ్రీనివాస్ తదితర అధ్యాపకులతో పాటు ఎన్సీసీ క్యాడెట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీ ర్స్, విద్యార్థులందరూ పా ల్గొని నేటి రాష్ట్ర ఏకతా దివాస్, నేషనల్ యూనిటీ డే ప్రతిజ్ఞ కార్యక్రమా న్ని విజయవంతం చేశారు. ఈ కా ర్యక్రమాన్ని ఉద్దేశించి దేశ అభివృద్ధిలో యువత ముందుండి, దేశ అభివృద్ధిని చేయాలని పిలుపునిచ్చారు.

పూల సోయగాలతో వెల్లివిరిసిన బతుకమ్మ సంబరాలు...

పార్ది (బి)లో సందడిగా బతుకమ్మ వేడుకలు.

ఆకట్టుకున్న రంగురంగుల పూల బతుకమ్మలు..

ఆదిలాబాద్ టౌన్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) సాత్నాల మండ లంలోని పార్ది(బి) గ్రామంలో బతుకమ్మ సంబరాలు శనివారం సందడిగా జరిగాయి. గ్రామంలోని మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించుకుని బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తంగేడు, గునుగు, బంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ ఆటలాడారు. చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పూల సోయగాలు, మహిళల ఆటపాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

తర్నం గ్రామంలో వైద్య శిబిరం

--ఇంటింటా జ్వరల సర్వే.. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

నేరడిగొండ, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): మండలంలోని తర్నం గ్రామంలో శనివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వైద్య సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో భాగంగా హెల్త్ సూపర్వైజర్ ఎ. సంతోష్, ఏఎన్ఎంలు శ్యామల,గంగమణి, ఆశా కార్యకర్తలు ఆనంద, అనురాధ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి జ్వర సర్వే నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, జ్వరం తదితర లక్షణాలు ఉన్నవారిని గుర్తించి తగిన వైద్య సూచనలు అందించారు. అలాగే 'డ్రై డే' కార్యక్రమంలో భాగంగా ఇళ్లలోని నీటి నిల్వలను పరిశీలించి, నిల్వ ఉన్న నీటిని తొలగించారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు వీధుల్లో యాంటీ లార్వా మందులను పిచికారీ చేయడంతో పాటు దోమల నివారణ స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

విద్యార్థులు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ప్రముఖ న్యాయ వాది అట్టెం రాములు

ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం

ఇచ్చోడ, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి) విద్యార్థులు ఒత్తిళ్లను సమర్థంగా అధిగమిస్తూ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రముఖ న్యాయ వాది అట్టెం రాములు పిలుపునిచ్చారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇచ్చోడలో శనివారం మానసిక ఆరోగ్యంపై విద్యా ర్థులకు అవగాహన కల్పించేందుకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల నోడల్ అధికారి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. సరస్వతి వైస్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన సామాజిక సం స్కర్త, న్యాయవాది, అట్టెం రాములు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువు, భవిష్యత్తు, వ్య క్తిగత జీవితాలకు సంబం ధించిన అనేక ఒత్తిళ్లను ఎ దుర్కొంటున్నారని, వాటిని సమర్థంగా అధిగమిస్తూ మానసిక ఆరోగ్యాన్ని కాపాడు కోవడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నా రు.విద్యార్థులు ప్రేమపూర్వకమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో పెరుగుతూ ఆత్మవిశ్వా సాన్ని అలవర్చుకోవాలని సూచించారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దే శించుకొని, వాటిని సాధించే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలు పునిచ్చారు. మానసిక ప్ర శాంతతను పెంపొందించు కోవడానికి యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన కార్య క్రమాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు.మానసిక ఆరోగ్యం మెరుగ్గా ఉన్నప్పు డే ఆలోచనల్లో స్పష్టత, పనిలో ఏకాగ్రత, జీవితంలో సానుకూల దృక్పథం పెరుగు తాయని అన్నారు. విద్యార్థ లు ఒత్తిళ్లకు లోనుకాకుండా, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ, పరస్పర ప్రేమాభి మానాలతో కూడిన వాతావ రణంలో తమ వ్యక్తిత్వాన్ని వికసింపజేసుకోవాలని ఆయన సూచించారు. లక్ష్య సాధనకు మానసిక ఆరోగ్యం పునాది అని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో డా. మురళి, డా.మధు. ప్రభాత్‌రావ్, టి.నర్సయ్య విజయ్ కుమార్, డా. సరితా రాణి, డా.రాధ, సుభాష్, మాధురి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పై కవిత చేసిన ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదు

కవిత ఆరోపణలపై మాజీ మంత్రి జోగు రామన్న కౌంటర్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి) టిఆర్ఎస్ అధినేత్రి కవిత బిఆర్ఎస్ పార్టీపై చేసిన ఆ రోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని పేర్కొన్నారు. ఇం ద్రవెల్లి లో జరిగిన పాంచ జన్య సభలో కవితా బిఆర్ ఎస్ పై చేసిన వ్యాఖ్యలను జోగు రామన్న తీవ్రంగా ఖండించారు.జిల్లాలోని చనాకా కోరట ప్రాజెక్టు గురించి వాస్తవాలు తెలియకుండానే టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత మాట్లాడుతున్నారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఇంద్రవెల్లి పాంచ జన్య సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్టీ లక్ష్యంగా చేసుకుని కవిత ఆరోపణలు చేయడం సరికాదని శనివారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత వ్యాఖ్యలను ఖండిస్తు న్నామన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ బీఆర్ ఎస్ హయాంలో 2015లో జీవో 120 ప్రకారం 1220 కోట్లు మంజూరు ఇచ్చామ న్నారు. 2025లో అది కాస్త 1590 కోట్లు అయిందన్నారు. తమ హయాంలో పూర్తి ప్రాజెక్టు 13 వందల కోట్లు కూడా దాటలేదన్నారు. కానీ కవిత మాత్రం 17 వందల కోట్లు అవినీతి జరిగిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. ప్రాజెక్టుతో పాటు నీటి వినియోగం విషయంలో కేటీఆర్‌పై విమర్శలు చేశారన్నారు. తాము అధికారంలో ఉన్న సమ యంలో అనేక మార్లు కేంద్రానికి లేఖలు రాశామని, టీ ఎన్‌బీపాస్ కింద నూతన పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు ఇస్తామని, అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పునరుద్ధ రిస్తామని ప్రతిపాదనలు పంపినా కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు.జిల్లా గురించి ఏమీ తెలియకుం డా టీఆర్ఎస్ అధినేత్రి సభ నిర్వహించి అబద్ధాలు మాట్లాడారని, దీనిపై తాము ఎ క్కడైనా సమాధానం ఇవ్వ డానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 67 జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను కూడా మంజూ రు చేయడం జరిగిందని అన్నారు.ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, ఇజ్జగిరి నారాయణ,అన్నెలా వాసత్, యాసం నర్సింగరావు, మెట్టు ప్రహ్లద్, చందాల రాజన్న, లింగారెడ్డి, సాజితుద్దీ న్, మారిశెట్టి గోవర్ధన్, మద్దుల ఊషన్న, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

సాకేరలో ఇంకుడు గుంతల నిర్మాణం

సోనాల, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): సోనాల మండలంలోని సాకేర గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. వృథాగా పోయే వాన నీటిని భూమిలోకి ఇంకించడం ద్వారా భవిష్యత్తులో తాగు, సాగు నీటి ఎద్దడిని నివారించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.?ఈ కార్యక్రమం లో ప్రతి ఇంటివద్ద ఇంకుడు గుంతలను విధిగా నిర్మించుకోవాలని ఎంపీడీవో రత్నాకర్ రావు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా, ఇళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడంలో ఈ గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ మోతి సింగ్, ఉప సర్పంచ్ రాథోడ్ భీమావు పాల్గొన్నారు.

ఎల్‌నినో దెబ్బకు పడిపోయిన దిగుబడులు.. ఆదుకోవాలని రైతుల డిమాండ్

నేరడిగొండ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి ఈ ఖరీఫ్ లో వేసిన పత్తి, సోయాబిన్, కందులు అత్యల్ప వర్షపాతం నమోదు కావడం ఎలినినో ప్రభావ తీవ్రత అధికంగా ఉండడం ద్వారా చేతికి వచ్చిన పంటలు రెండు, మూడు క్వింటాల్ వరకు మాత్రమే పంట దిగుబడి వచ్చిన పరిస్థితి ఉంది.రాష్ట్ర ప్రభుత్వం ఈ రబిలో నీటి లభ్యత,విద్యుత్ అంతంతా ఉంటుందని అనడంతో మరొక పక్క కరువు జిల్లాగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాకి రైతు భరోసా తో పాటు పరిహారం ఇచ్చేలా చూడవలసిన అవసరం ఉందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం రైతాంగం అంతా కూడా ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి లేదు. ప్రస్తుతం రైతులు రైతు భరోసా నిధులకోసం ఎదురు చూసే పరిస్థితి దాపూరించిందని రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలనుండి రుణ విముక్తి చేయాల్సిన అవసరం ఉంది., ప్రస్తుతం ఎలినినో ప్రభావం మూలంగా వాతావరణంలో పెను మార్పులు కనిపిస్తున్నాయని గత ఏడాది ఖరీఫ్ 2025లో వేసిన పంటలకి పంట ఎదుగుదల కోసం రైతులు నానా తిప్పలు పడినా, గత 16ఆగస్టు నుండి నవంబర్ నెల వరకు కురిసిన అకాల అతి భారీ వర్షాలకి రైతులు సాగుచేసిన పంటలన్ని నష్టపోయినా పరిస్థితి ఉందని, ఈ ఏడాదిలో రైతులకి తీవ్రమైన వ్యవసాయ ఆర్థిక సంక్షోభయం ఏర్పడడం మూలంగా, నష్టపోయినా పంటలకి ఒక ఎకరాకి పది వేల రూపాయలు ఇస్తానని జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు హామీచ్చిన ఇంత వరకు కూడ ఏ ఒక్క రైతుకి పంట నష్టపరిహారం రాలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కృష్ణ, అరవింద్, ఫకీర్, హేమ్లా, రాయిలు తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సేవలు అభినందనీయం

జన్నారం,అక్టోబర్30(ప్రజాజ్యోతి)తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి మానవతా దృక్పథంతో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రభుత్వ అధికారులు కొనియాడారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం ప్రవాసి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా... వరంగల్ చింతల్‌కు చెందిన సయ్యద్ ముస్తఫా సౌదీ అరేబియాలో గత కొద్ది రోజుల క్రితం మరణించారు. ఉపాధి నిమిత్తం సౌదీకి వెళ్లిన ముస్తఫా అక్కడే మరణించడంతో ఆయన భార్య, ఒక్క కుమార్తె అనాథలుగా మిగిలారు.తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ దేశాల్లో మరణించిన వారి కుటుంబాలకు అమలు చేస్తున్న రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా పథకం కింద పరిహారం అందించాలని కోరుతూ టీజీడబ్ల్యూడబ్ల్యూసి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని ప్రజావాణి కేంద్రానికి తీసుకెళ్లారు. బాధితురాలు అలియా ఫాతిమా, ఆమె కుమార్తె అమీరా ఫాతిమాలకు రూ.5 లక్షల మృతధనం ఇవ్వాలని ప్రవాసి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకానికి కృతజ్ఞతలు తెలిపారు.గల్ఫ్ కార్మికుల పరిరక్షణకు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి గత కొన్ని సంవత్సరాలు గా నిరంతరం కృషి చేస్తోందని భావించిన ప్రభుత్వ అధికారులు... తెలంగాణ ప్రజా భవన్‌లో ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ గద్వాల విజయలక్ష్మి, ఎన్నార్ఐ సెల్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డిలు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య, కన్వీనర్ సంద సుదర్శన్‌లను శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లైజన్ ఆఫీసర్ తనీష్ మునుగోటి, వాలంటీర్లు గంగుల మురళీధర్ రెడ్డి, జయశ్రీ గూడూరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో.. అచలాపూర్ భక్తుల పూజలు.........

బెజ్జూర్ అక్టోబర్31 (ప్రజా జ్యోతి): బెజ్జూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో మహిళా భక్తులు శ్రీ లలిత సహస్రనామ స్తోత్రాలు పారాయణం చేశారు. తెల్లవారుజామునే ఆలయానికి భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం లలిత సహస్ర నామ స్తోత్రాలు పారాయణం చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని అచలాపూర్ భక్తులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతి పురాతనమైన మొట్టమొదటి శ్రీ రంగనాయక స్వామి మహిమగల ఏకైక ఆలయమని తెలుసుకొని వచ్చినట్లు భక్తులు తెలిపారు. ఆలయంలో పూజలు చేయడం స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందని భక్తులు తెలిపారు. దర్శనానికి వచ్చిన అచలాపూర్ భక్తులకు శ్రీ రంగనాయక స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగేడి పల్లి మహేష్ ఆలయ చరిత్ర వివరించారు. ఆలయాల్లో ఉత్సవ కార్యక్రమాలు చేసినా మాకు సమాచారం అందించండి అని కోరారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అధ్యక్షుడు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవాలి

కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): ప్రజల సంక్షేమం, జిల్లా అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం జరగకుండా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం మంచిర్యాలలో రూ.129.25 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రిని, అదనంగా రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దండేపల్లిలో ఎరువుల దుకాణాల తనిఖీ

దండేపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):మండలంలో ఇంటర్నల్ స్క్వాడ్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా శనివారం వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ వి. గోపి, మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీకాంత్ సంయుక్తంగా ముత్యంపేట్, దండేపల్లి, మేదరిపేట్ గ్రామాల్లోని పలు ఎరువుల (ఫర్టిలైజర్) దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏడీఏ గోపి డీలర్లకు పలు కీలక సూచనలు చేశారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని, ప్రతిరోజు విధిగా స్టాక్ బోర్డును ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే, ఈ-పాస్ విధానానికి, గ్రౌండ్ ఫిజికల్ బ్యాలెన్స్‌కు ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా సరిగ్గా సరిపోయేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. స్టాక్ నిర్వహణలో నిబంధనలు పాటించని పక్షంలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వోల్లాల లచ్చన్న కన్నుమూత

దండేపల్లి, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు వోల్లాల లచ్చన్న (బాపు) శనివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. సంఘం అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ఆయన విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి, సంఘం అభివృద్ధికి విశేష సేవలందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ అందరి మన్ననలు పొందారు. ఆయన మృతి పట్ల విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి మండలానికి తీరని లోటని పేర్కొన్నారు.

అద్దె భవనం ముద్దు!స్వంత భవనం వద్దు!

మంచిర్యాలరూరల్ అక్టోబర్31(ప్రజాజ్యోతి) ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చే జిల్లా రవాణా శాఖకు సొంత కార్యాలయం నిర్మించుకోవడానికి ఏళ్ళు గడుస్తున్నా శ్రద్ధ వహించకపోవడంలో వ్యవస్థలోని నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది.ఒకవైపు ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి అవుతున్నాయి మొర్రో అని ప్రజలు గగ్గోలు పెడుతున్న సందర్భాలు అనేకం. మరోవైపు ప్రభుత్వ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించి భూమి నిరుపయోగంగా ఉండటం అధికారుల పనితీరుపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.మంచిర్యాల జిల్లా రవాణా శాఖ కార్యాలయం గత సుమారు 15 ఏళ్లుగా అద్దె భవనంలోనే కొనసాగడం గమనార్హం.నెలకు రూ.15 వేల నుంచి రూ.17 వేల వరకు అద్దె చెల్లిస్తున్నట్లు సమాచారం,లెర్నింగ్ లైసెన్స్,రిజిస్ట్రేషన్ సేవల కోసం ఏర్పాటు చేసిన షెడ్డుకు సంబంధించిన స్థలానికి మరో రూ.2 వేల వరకు చెల్లిస్తున్నట్లు తెలిసింది.అంటే ప్రభుత్వ కార్యాలయ నిర్వహణ కోసం ప్రతి నెలా ప్రజాధనం ఖర్చవుతున్న దుస్థితి నెలకొంది.

-- ఆదాయం బోలెడు కార్యాలయం కరువు

మంచిర్యాల జిల్లా రవాణా శాఖ ద్వారా ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు ఆదాయం సమకూరుతున్నట్లు అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి.ఇంతటి ఆదాయం సమకూర్చే శాఖకు సొంత కార్యాలయం లేకపోవడం విడ్డూరంగా మారింది.ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలో ముందున్న శాఖకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో మాత్రం ఎందుకింత జాప్యం జరుగుతోంది? కార్యాలయ నిర్మాణానికి నిధులు లేవా? ప్రతిపాదనలు పంపలేదా?పంపిన ప్రతిపాదనలకు ఆమోదం లభించలేదా?లేక అధికారుల మధ్య సమన్వయ లోపమే కారణమా?అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

-- భూమి కేటాయింపుతో స్వస్తి

గతంలో ఆర్టీఓ కిష్టయ్య విధులు నిర్వర్తించిన వేళలో నస్పూర్ శివారులోని సర్వే నంబర్ 72లో జిల్లా రవాణా శాఖ కార్యాలయ నిర్మాణం కోసం సుమారు తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు సమాచారం.కానీ జాతీయ రహదారి విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాలు భూసేకరణకు వెళ్లగా,కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి సుమారు ఒక ఎకరం 20 కుంటలు న్యాక్ కేంద్రానికి అవసరమైన మేరకు మరో ఎకరం కేటాయించినట్లు తెలుస్తోంది.ఇంతటి భూమి కేటాయింపుల తర్వాత కూడా రవాణా శాఖ కార్యాలయ నిర్మాణం ఎందుకు ముందుకు సాగలేదు? ప్రస్తుతం మిగిలిన భూమి ఎంత?ఆ భూమి రవాణా శాఖ పేరున ఉందా?భవన నిర్మాణానికి ఏమైనా సాంకేతిక లేదా పరిపాలనాపరమైన అభ్యంతరాలు ఉన్నాయా? ఈవివరాలను అధికారులు ప్రజలకు వెల్లడించాల్సిన బాధ్యత లేదా అని ప్రజలు అగ్రహిస్తున్నారు.

--ప్రత్యామ్నాయ ప్రయత్నాలూ విఫలమేనా

కొన్ని నెలల ముందు సింగరేణి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటివ్ క్వార్టర్స్‌లో రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరిగాయి.కానీ ఆప్రయత్నాలు కూడా కొద్ది నెలలకే నిలిచిపోయినట్లు తెలుస్తోంది.ఒక శాశ్వత కార్యాలయం ఏర్పాటు విషయంలో ఇన్ని ప్రత్యామ్నాయాలు పరిశీలించినా చివరకు అద్దె భవనానికే పరిమితం కావడం వెనుక అసలు కారణాలేమిటి? అధికారుల మార్పులతో ప్రతిపాదనలు మరుగున పడుతున్నాయా? లేక కార్యాలయ నిర్మాణానికి చిత్తశుద్ధితో ప్రయత్నాలు జరగడం లేదా అని తెలియాల్సి ఉంది.

--అద్దె చెల్లింపులతో ఖజానాకు గండి

ప్రజాధనంతో నడిచే ప్రభుత్వ కార్యాలయానికి అద్దె రూపంలో ఇప్పటివరకు ఎంత చెల్లించారు?భవన యజమానితో కుదుర్చుకున్న ఒప్పందం ఏమిటి? అద్దె నిర్ణయానికి అనుసరించిన నిబంధనలు ఏమిటి? షెడ్ స్థలానికి చెల్లిస్తున్న మొత్తానికి సంబంధించిన అనుమతులు,బిల్లులు ఏమిటి?గత 15 ఏళ్లుగా మొత్తం ఎంత ఖర్చయింది? ఈ వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి.అద్దె చెల్లింపుల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని ఆధారాలు లేకుండా చెప్పలేం.కానీ ప్రజాధనం ఖర్చవుతున్నప్పుడు దాని పారదర్శకతపై ప్రశ్నించడం ప్రజల హక్కు.

--రవాణాశాఖ కమీషనర్ సైలెంట్

రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.ముందుగా కేటాయించిన ప్రభుత్వ భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి,ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్థలాన్ని నిర్ధారించాలి.భవన నిర్మాణానికి ఉన్న అడ్డంకులను గుర్తించి,నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలి.అవసరమైతే ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చే రవాణా శాఖకు సొంత భవనం నిర్మించడానికి ఇంకా ఎన్ని సంవత్సరాలు పట్టాలి? తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు జరిగినా అధికారుల జాప్యంతో కేటాయించిన భూమి పలు శాఖలకు దారదత్తం అయింది.కార్యాలయ నిర్మాణం ప్రారంభం నిలిపి వేతకు బాధ్యులు ఎవరు? ప్రజాధనం అద్దె రూపంలో ఖాళీ అవుతుంటే సంబంధిత ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా వహిస్తున్నారు? ఇప్పటికైనా రాష్ట్ర రవాణాశాఖ కమీషనర్ స్పందించి ఆర్టీఓ కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకతలో చక్కని ప్రతిభ

అధికారులకు, కార్మికులకు అభినందనలు శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

అక్టోబర్‌లో భూగర్భ గనుల్లో 105 శాతం ఉత్పత్తి.. వార్షిక లక్ష్యాన్ని అధిగమిస్తాం

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా అక్టోబర్ మాసంలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో చక్కని ప్రతిభ కనబరిచిందని ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఐదు భూగర్భ గనులు, ఒక ఓపెన్‌కాస్ట్ గని వంద శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాయని , అక్టోబర్ మాసంలో ఏరియా మొత్తంగా 99 శాతం ఉత్పత్తి సాధించినట్లు, మిగిలిన ఆరు నెలల్లో వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని నూటికి నూరు శాతం సాధించడంతో పాటు అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీరాంపూర్ ఏరియాలో అక్టోబర్ నెలకు సంబంధించి శనివారం జి.ఎం కార్యాలయం లో పత్రిక విలేఖరుల సమావేశం లో పలు విషయాలు తెలిపారు. అక్టోబర్ నెలకు నిర్దేశించిన 5,35,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 5,04,431 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 94 శాతం సాధించినట్లు జీఎం వివరించారు. ఇందులో ఎస్ఆర్‌పీ 3 అండ్ 3ఏ గని 117 శాతం, ఆర్కే ఎన్‌టీ గని 111 శాతం, ఆర్కే-5 గని 102 శాతం, ఆర్కే-7 గని 101 శాతం, ఎస్ఆర్‌పీ-1 గని 100 శాతం ఉత్పత్తి సాధించాయని తెలిపారు. ఐకే-1ఏ గని 94 శాతం ఉత్పత్తితో లక్ష్యానికి స్వల్ప దూరంలో నిలిచిందన్నారు. మొత్తంగా ఏరియాలోని భూగర్భ గనులకు నిర్దేశించిన 1,15,000 టన్నుల లక్ష్యానికి గాను 1,20,647 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 105 శాతం సాధించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా శ్రీరాంపూర్ ఏరియాలోని రెండు ఉపరితల గనుల్లో ఎస్ఆర్‌పీ ఓసీపీ అక్టోబర్ మాసంలో 101 శాతం ఉత్పత్తి సాధించగా, ఐకే ఓసీపీ 67 శాతం ఉత్పత్తి నమోదు చేసిందని తెలిపారు. నవంబర్ మాసంలో ఐకే ఓసీపీలోనూ నూటికి నూరు శాతం ఉత్పత్తి సాధించేందుకు ప్రత్యేక కృషి చేస్తామని వెల్లడించారు. ఓపెన్‌కాస్ట్ గనులకు అక్టోబర్ నెలలో నిర్దేశించిన 4,20,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 3,83,784 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 91 శాతం సాధించినట్లు వివరించారు. మొత్తంగా అక్టోబర్ మాసంలో ఉత్పత్తి, ఉత్పాదకత పరంగా మంచి ఫలితాలు సాధించామని, నవంబర్ నెలలో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని జీఎం స్పష్టం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని బొగ్గుకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తిని పెంచాల్సిన బాధ్యత సింగరేణిపై ఉందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉత్పత్తిని పెంచేందుకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ కృషి చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గత నెలతో పోలిస్తే అక్టోబర్ మాసంలో శ్రీరాంపూర్ ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత గణనీయంగా పెరిగాయన్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమిస్తామని మరోసారి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా

ఉద్యోగులు, అధికారులు, శ్రీరాంపూర్ ప్రాంత ప్రజలకు జి.ఎం. దీపావళి శుభాకాంక్షలను తెలిపారు. అలాగే, శ్రీరాంపూర్ ఏరియాలో మెడికల్ ఇన్‌వాలిడేషన్‌కు గురైన ఉద్యోగుల వారసులకు ఇప్పటివరకు 3,868 డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించినట్లు జీఎం తెలిపారు. 322 మంది ఉద్యోగులకు ఎల్ఎస్‌పీ మరో 14 మందికి ఎంఎంసీ చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు. ఉద్యోగ విరమణ పొందిన 9,801 మంది ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ కింద మెడికల్ కార్డులు అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీవైపీఎం క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి

మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్

పోలీసు అమరవీరుల స్ఫూర్తితో మెగా రక్తదాన శిబిరం

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): పోలీసు అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు వారి ధన, మాన, ప్రాణాల రక్షణ కోసం పోలీసు అమరవీరులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందించాలనే లక్ష్యంతో సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసు అమరవీరులు ప్రజల ప్రాణాల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసినట్లే, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటంలో రక్తదానం కూడా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, క్లిష్టమైన శస్త్రచికిత్సల సమయంలో రక్తం ఎంతో అవసరమని, ఒకరు చేసే రక్తదానం మరొకరికి ప్రాణ దానంగా మారుతుందని వివరించారు. ఈ శిబిరంలో పోలీసు సిబ్బందితో పాటు యువత, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని డీసీపీ పేర్కొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు. అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందించడంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, పోలీసు శాఖతో సమన్వయంతో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు డాక్టర్ రెడ్డి, సీహెచ్ మహేందర్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ డీసీపీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, ఎస్ఐలు, మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ జై భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సీహెచ్ మహేందర్, సీనియర్ సభ్యుడు వి.మధుసూదన్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల అధ్యక్షుడు పి.వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఏ.వి.రావు, లయన్ డాక్టర్ కె.సుగుణాకర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ

ప్రజల గొంతుకను నొక్కేస్తున్నారు..

నియంతృత్వాన్ని సహించేది లేదు

ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): పార్లమెంట్‌లో ప్రతిపక్షాల గొంతుకను అణచివేస్తూ బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించిన ప్రతిసారీ మైక్ కట్ చేయడం కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడేందుకు ప్రయత్నించినప్పుడు మైక్ కట్ చేయడం, ప్రజా సమస్యలను ప్రస్తావిస్తే ప్రతిపక్ష సభ్యుల గొంతుకను నొక్కేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధమని అన్నారు. లోక్‌సభ స్పీకర్ దేశంలోని ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహించాల్సింది పోయి బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. పార్లమెంట్ ప్రజాస్వామ్య చర్చలకు వేదిక కావాల్సింది పోయి ప్రతిపక్షాల గొంతుకను అణచివేసే వేదికగా మారడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా విద్యార్థులపై దాడులు చేస్తూ, వారిని ఉగ్రవాదులుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేయడం దారుణమని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజల సమస్యలు, ఆకాంక్షలను పార్లమెంట్‌లో వినిపించడం ప్రతిపక్షాల బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ హెచ్చరించారు.

పేద కుటుంబానికి ఎమ్మెల్యే అండ.. రూ.5 వేల ఆర్థిక సహాయం

దండేపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): మండలంలోని తాళ్లపేట గ్రామానికి చెందిన బోయిని చంద్రయ్య (70) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే తరఫున రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల దుర్గ ప్రసాద్, నిహాల్ ఖాన్, సందేల తిరుపతి, ఎల్లయ్య, కోవ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం

దేశ సమగ్రత, ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): దేశంలోని ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, (రెవెన్యూ) వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించుకుంటూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని తెలిపారు. దేశ ప్రజలందరిలో ఐక్యతా భావం మరింత బలోపేతం కావాలని, జాతీయ సమైక్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ వేడుకలు

భారత కార్మికోద్యమ చరిత్రలో ఏఐటీయూసీది కీలక పాత్ర

కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు కొనసాగించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): భారత కార్మికోద్యమ చరిత్రలో కీలక పాత్ర పోషిస్తున్న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంచిర్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేకల దాసు మాట్లాడుతూ.. భారతదేశంలో కార్మికుల హక్కుల కోసం జాతీయ స్థాయిలో పోరాడేందుకు సమైక్య వేదిక అవసరమనే లక్ష్యంతో 1920 అక్టోబర్ 31న అప్పటి బొంబాయి (ప్రస్తుత ముంబై) నగరంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆవిర్భవించిందన్నారు. దేశంలో ఏర్పడిన తొలి జాతీయ స్థాయి కార్మిక సమాఖ్యగా ఏఐటీయూసీ గుర్తింపు పొందిందన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజపతిరాయ్ తొలి అధ్యక్షుడిగా, దివాన్ చమన్‌లాల్ తొలి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. జోసెఫ్ బాప్టిస్టా, ఎన్.ఎం. జోషి తదితరులు సంస్థ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. 64 కార్మిక సంఘాలకు చెందిన 101 మంది ప్రతినిధులు, సుమారు లక్షా 40 వేల మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తూ ఆవిర్భావ మహాసభలో పాల్గొన్నారని గుర్తుచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, వి.వి. గిరి, సరోజినీ నాయుడు, సి.ఆర్. దాస్ వంటి ప్రముఖ నాయకులు కూడా తదనంతర కాలంలో ఏఐటీయూసీ కార్యకలాపాలు, మహాసభలతో అనుబంధం కలిగి ఉన్నారని తెలిపారు. బ్రిటిష్ పాలనలో కార్మికులు తక్కువ వేతనాలు, రోజుకు 12 నుంచి 16 గంటల పని, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులను సంఘటితం చేసి సమ్మెలు, నిరసనలు, ఉద్యమాల ద్వారా ఏఐటీయూసీ జాతీయ స్థాయిలో కార్మిక పోరాటాలకు వేదికగా నిలిచిందని తెలిపారు .కార్మికులకు ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యుటీ, పెన్షన్, వేతనంతో కూడిన సెలవులు, మహిళా కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. 1926 ట్రేడ్ యూనియన్ల చట్టం ద్వారా కార్మిక సంఘాలకు చట్టబద్ధ గుర్తింపు కల్పించే ప్రక్రియలోనూ కార్మికోద్యమం కీలక పాత్ర పోషించిందని వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ, కాంట్రాక్టు కార్మిక వ్యవస్థ విస్తరణ, శాశ్వత ఉద్యోగాల తగ్గింపు, కార్మిక చట్టాల్లో మార్పులు, కనీస వేతనాల సమస్యలు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడం కార్మికులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత, పెన్షన్, వైద్య సదుపాయాలు అందని పరిస్థితి నెలకొందన్నారు. సింగరేణి బొగ్గు గనులతో పాటు వివిధ పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణ, కాంట్రాక్టు కార్మికులకు న్యాయం, ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాలు, పదవీ విరమణ అనంతర సంక్షేమం కోసం కార్మిక సంఘాలు మరింత ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని మేకల దాసు పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యతే బలం, సంఘటిత పోరాటమే హక్కుల సాధనకు మార్గమనే నినాదంతో ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కలిందర్ అలీ ఖాన్, ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, లింగం రవి, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రీజియన్ అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీనివాస్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు రాజేశం, గోలి శంకర్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి తిరుమల, దేవి పోచన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం

ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కందికట్ల వీరభద్రయ్య

శ్రీరాంపూర్‌లో ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలోని సీసీ నరసయ్య భవన్ వద్ద ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కందికట్ల వీరభద్రయ్య హాజరయ్యారు. తొలుత బ్రాంచ్ సెక్రటరీ ఎస్.కె. బాజీ సైదా ఎర్రజెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ సెక్రటరీ ఎస్.కె. బాజీ సైదా మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేస్తోందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడం, కార్మికుల సంక్షేమాన్ని పరిరక్షించడం లక్ష్యంగా సేవ్ సింగరేణి జాతా, హెడ్ ఆఫీస్ ముట్టడి, జెన్‌కో ముట్టడి వంటి కీలక ఉద్యమ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా గుర్తింపు సంఘంగా కార్మికులకు ప్రయోజనం చేకూర్చే 24 కీలక ఒప్పందాలు కుదిరేలా కృషి చేశామని వెల్లడించారు. సొంత ఇంటి పథకం, పెర్క్స్‌పై పన్ను వంటి ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి సంబంధించి కూడా ఒప్పందాలు సాధించామని తెలిపారు. ఈ ఒప్పందాలను క్షేత్రస్థాయిలో అమలు చేయించి కార్మికులకు పూర్తి ప్రయోజనాలు అందేలా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. అలాగే కార్మికులకు దీపావళి బోనస్, లాభాల వాటా సాధించడంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఏఐటీయూసీ నిరంతర పోరాటాలు, కార్మికుల ఐక్య ఉద్యమాల ఫలితంగానే నేడు సింగరేణి కార్మికులు దీపావళి బోనస్‌తో పాటు లాభాల వాటా పొందుతున్నారని తెలిపారు. కార్మికులకు రావాల్సిన ప్రతి హక్కు, ప్రయోజనం అందే వరకు ఏఐటీయూసీ పోరాటం ఆగదని అన్నారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. కార్మికులకు నష్టం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలను ఐక్యం చేస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కాపాడటంతో పాటు మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, కార్మిక సంక్షేమం కోసం నిరంతరం ఉద్యమిస్తామని అ న్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ రాచర్ల చంద్రమోహన్, ఏరియా సెక్రటరీ మూడ సుధాకర్, జిల్లా కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, అధికార ప్రతినిధి రాజ్ కుమార్, పిట్ సెక్రటరీలు నర్సింగరావు, నాగేశ్వరరావు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వెంకటేష్, నాయకులు ప్రతాప్, జి.పి. రావు, నరేందర్, సాయిలు, బిరయ్య తదితరులు పాల్గొన్నారు.

గంజాయి వినియోగం, సరఫరా చేసే యువకులకు అర్ధరాత్రి సీపీ కౌన్సెలింగ్

మంచిర్యాలలో ఆకస్మిక తనిఖీలు.. గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): గంజాయి వినియోగం, సరఫరాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డెర కాలనీ, వికాస్ నగర్ ప్రాంతాల్లో ఆయన ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. గతంలో గంజాయి సేవించడం, సరఫరా చేయడం వంటి నేరాలకు పాల్పడి కేసులు నమోదైన యువకుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించి, గంజాయి వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, సామాజిక దుష్పరిణామాలను వివరించారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇతరులను సైతం వాటి వినియోగానికి ప్రోత్సహించవద్దని సూచించారు. గంజాయి సేవించడం వల్ల మొదట నష్టపోయేది వారేనని, వారి ఆరోగ్యంతో పాటు కుటుంబ గౌరవం, భవిష్యత్తు కూడా దెబ్బతింటాయని సీపీ పేర్కొన్నారు. కొద్దిపాటి డబ్బు కోసం గంజాయిని సరఫరా చేస్తూ ఇతర యువత జీవితాలను నాశనం చేయడం సరికాదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి యువతకు సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి వారిపై

చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొదటిసారి గంజాయి వినియోగానికి పాల్పడిన యువకుల్లో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరపున కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి డీ-అడిక్షన్ సహాయం అందిస్తామని తెలిపారు. అయితే యువతను గంజాయి వ్యసనానికి ప్రోత్సహించే, సరఫరా చేసే వ్యక్తులపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గంజాయి మత్తులో రోడ్లపై గొడవలు చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడతాయని, ముఖ్యంగా చిన్నారులపై ప్రతికూల ప్రభావం పడుతుందని సీపీ పేర్కొన్నారు. యువకులు తమ ప్రవర్తనను మార్చుకుని కుటుంబ సభ్యులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. యువతకు మంచి భవిష్యత్తు కల్పించేందుకు పోలీస్ శాఖ సహకరిస్తుందని, ఉపాధి, నైపుణ్య శిక్షణ, డీ-అడిక్షన్ వంటి అవసరాల్లో తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గంజాయి వినియోగం, సరఫరాపై నిరంతర నిఘా కొనసాగించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ ఆదేశించారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గంజాయి సరఫరా మూలాలను గుర్తించి అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, మంచిర్యాల పట్టణ ఎస్సైలు ఆది మధుసూదన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియా బీసీ లైజన్ ఆఫీసర్‌గా కృష్ణ ప్రసాద్ నియామకం

బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఓ టు జీఎంగా విధులు నిర్వహిస్తున్న కృష్ణ ప్రసాద్ శ్రీరాంపూర్ ఏరియా బీసీ లైజన్ ఆఫీసర్‌గా నియమితులైన సందర్భంగా బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బ్రాంచ్ నాయకులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, ఏరియా నాయకులు, వివిధ గనుల పిట్ కార్యదర్శులు, బీసీ ఉద్యోగులు పాల్గొని నూతనంగా నియమితులైన కృష్ణ ప్రసాద్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన సమస్యలు, ముఖ్యంగా ప్రమోషన్ పాలసీలో న్యాయంగా దక్కాల్సిన హక్కులు, ఇతర ఉద్యోగ సంబంధిత సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన లైజన్ ఆఫీసర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకుడు మస్కె సమ్మయ్య మాట్లాడుతూ భగవంతుడికి, భక్తుడికి మధ్య పూజారి అనుసంధానకర్తగా వ్యవహరించినట్లే, యాజమాన్యానికి, బీసీ ఉద్యోగులకు మధ్య లైజన్ ఆఫీసర్ అనుసంధానకర్తగా ఉంటూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృష్ణ ప్రసాద్ సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా మాట్లాడుతూ, బీసీ కార్మికులకు రిజర్వేషన్లకు సంబంధించిన ప్రమోషన్లలో ఏవైనా న్యాయమైన సమస్యలు ఎదురైతే వాటిని గుర్తింపు సంఘం దృష్టికి తీసుకురావాలని, యాజమాన్యంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శులు మారుతి, బద్రి బుచ్చయ్య, సహాయ కార్యదర్శులు చంద్రమోహన్, మల్లేష్, రఘురాం, లక్కాకుల మహేష్, కొత్తపల్లి రవీందర్, రమేష్, రమేష్ బాబు, ఏరియా ఇంజనీర్ సురేష్, హనుమాన్ గౌడ్, సురేష్, నీలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పిట్ కార్యదర్శులు మనోజ్, రాజ్ కుమార్, భీమన్న, సిద్ధం అజయ్, తిరుపతి, శ్రీనివాస్, పవన్, సాంబయ్య, కారుకూరి శ్రీనివాస్, కుమారస్వామి, జీబీ సురేష్, లక్ష్మయ్య, వినోద్, సత్యం, గజ్జి కుమార్, మదన్, శంకరయ్య,

లక్ష్మీనారాయణ, బొడ్డు సందీప్, అమరగొండ మహేష్, కోతి శ్రీధర్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. బీసీ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, న్యాయమైన ప్రమోషన్ల సాధన, ఉద్యోగ సంబంధిత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా బ్రాంచ్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన జనరల్ మేనేజర్, రాష్ట్ర నాయకులు, గుర్తింపు సంఘం నాయకులు, అసోసియేషన్ నాయకులు, పిట్ కార్యదర్శులు, ఉద్యోగులందరికీ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేషనల్ హైవే అంశంలో రైతులను అడ్డుపెట్టుకొని రఘునాథ్‌రావుపై బురదజల్లడం మానుకోవాలి

బీఆర్ఎస్ అంటేనే అవినీతి..
బీజేపీపై ఆరోపణలు చేస్తే ప్రజలు నవ్వుకుంటారు
బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి నాగరాజు

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): నేషనల్ హైవే అంశాన్ని అడ్డుపెట్టుకొని రఘునాథ్‌రావుపై కొంతమంది దళారులు రైతులతో విమర్శలు చేయించడం సిగ్గుచేటని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి నాగరాజు అన్నారు. ఉద్దేశపూర్వకంగా రఘునాథ్‌రావును బద్నాం చేసే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాజీపూర్, లక్సెట్టిపేట మండలాలతో పాటు ఇతర ప్రాంతాల రైతుల సమస్యల పరిష్కారం కోసం రఘునాథ్‌రావు కేంద్ర మంత్రులను, నేషనల్ హైవే ప్రాంతీయ అధికారులను కలిసి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, లేఖలు, తేదీలతో కూడిన ఆధారాలు ఫేస్‌బుక్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయని, వాటికి సంబంధించిన స్క్రీన్‌షాట్లను మీడియా ముందు ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. కొంతమంది తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రైతులను పావులుగా ఉపయోగించుకుంటూ విమర్శలు చేయిస్తున్నారని ఆరోపించారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిపై బురదజల్లడం మానుకోవాలని కోరారు. బీజేపీపై అవినీతి ఆరోపణలు చేయడం విడ్డూరం అన్నారు .బీఆర్ఎస్ నాయకులు బీజేపీపై అవినీతి ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని కస్తూరి నాగరాజు విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం పెనాయిల్, ఎల్ఈడీ లైట్ల కొనుగోళ్లలో కుంభకోణానికి పాల్పడిందంటూ బీఆర్ఎస్ నాయకుడు ఒకరు విలేకరుల సమావేశం నిర్వహించి ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు. మధ్యప్రదేశ్‌లో గత 21 సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఈ కాలంలో ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ సుమారు రూ.25 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. అందులో పెనాయిల్‌కు సంబంధించి రూ.33,000, ఎల్ఈడీ బల్బులకు సంబంధించి రూ.11,800 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించడం సిగ్గుచేటని అన్నారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని, బీఆర్ఎస్ అంటేనే అవినీతి.. అవినీతి అంటేనే బీఆర్ఎస్ అని

విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగాయని, కాగ్ నివేదికలు సైతం ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల్లోని పలు అంశాలను వెల్లడించాయని గుర్తుచేశారు. బీజేపీపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ప్రజలు నవ్వుకుంటారని, ఇలాంటి విమర్శలు మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు కస్తూరి నాగరాజు, రాకేష్ రెన్వా, బీజేపీ జోనల్ అధ్యక్షుడు అమెరిశెట్టి రాజు, మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బొట్ల సత్యంతో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వైద్యుల బదిలీలతో.. రోగులకు నిరీక్షణ..

మంచిర్యాలరూరల్ అక్టోబర్31(ప్రజాజ్యోతి) ప్రభుత్వ ఆసుపత్రుల కు వచ్చే పేద,మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.కానీ మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రేడియాలజిస్టుల కొరత రోగులకు కొత్త సమస్యగా మారింది.సాధారణ బదిలీల నేపథ్యంలో విధుల్లో ఉన్న వైద్యులు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడంతో రేడియాలజీ విభాగంలో వైద్య సేవలకు ఆటంకం ఏర్పడింది. వైద్యుల కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన అధికారులు ప్రత్యామ్నాయ చర్యలకు శ్రీకారం చుట్టారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకుడు డా.కోటేశ్వర్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. రామగుండంలో విధులు నిర్వర్తిస్తున్న డా.గన్నేర్ల సుధాకర్‌ను మంచిర్యాల వైద్య కళాశాలకు బదిలీ చేయడంతో పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఇన్‌చార్జ్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించారు.ఈ నిర్ణయంతో ఆసుపత్రి పరిపాలన,రేడియోలాజి విభాగంలో వైద్య సేవలకు కొంత ఊరట లభించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆసుపత్రిలో రేడియాలజిస్టుల కొరత ప్రధాన సమస్యగా మారింది.మరో రేడియాలజిస్టు పోస్టు ఖాళీగా ఉండటంతో రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు,సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన

అవసరం ఉంది. వైద్యులను తాత్కాలిక సర్దుబాట్లతో కాకుండా పూర్తిస్థాయిలో వైద్యుల ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు రేడియాలజీ విభాగం హెచ్ఓడీ డా.భవానీ సైతం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనూ విధులు నిర్వర్తించేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.ఖాళీగా ఉన్న మరో రేడియాలజిస్టు పోస్టును కూడా అత్యవసరంగా భర్తీ చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లే ఆర్థిక స్థోమత లేక ఇక్కడి వైద్య సేవలపైనే ఆధారపడుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో రేడియాలజిస్టుల కొరతతో వారు ఇబ్బందులు ఎదుర్కోవడం ఆందోళన కలిగిస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి వైద్యుల నియామకంపై స్పష్టమైన చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుంది.

శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో ఘనంగా పదవీ విరమణ అభినందన కార్యక్రమం

ఉద్యోగుల సేవలు అభినందనీయం.. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో జీవించాలి

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులు వై. సత్యనారాయణ, పోచయ్య (ఎలక్ట్రీషియన్లు)లకు అభినందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏరియా వర్క్‌షాప్ ఐఎన్‌టీయూసీ యూనియన్ పిట్ సెక్రటరీ రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానాన్ని, సంస్థకు వారు అందించిన సేవలను నాయకులు గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపారు. ఎన్నో సంవత్సరాల పాటు క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములైన వారి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి పదవీ విరమణ పొందడం సంతోషకరమని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ యూనియన్ ఏరియా వర్క్‌షాప్ సెంట్రల్ కమిటీ, బ్రాంచ్ కమిటీ, పిట్ కమిటీ నాయకులు బ్రహ్మచారి, వెంకటేశ్వర్లు, మోహన్, హుస్సేన్ ఖాన్, శ్రీనివాస్, రామస్వామి, సతీష్, రాయలింగు, రాజేశ్వర్ గౌడ్, బాబు, రాజేందర్, మధుసూదన్, రాములు, గోపి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

21 ఏళ్ల సేవలందించిన హోంగార్డుకు ఆత్మీయ వీడ్కోలు

ఉద్యోగ విరమణ పొందిన షైక్ ఖాదర్ అహ్మద్‌ను ఘనంగా సత్కరించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): పోలీస్ శాఖలో 21 సంవత్సరాల పాటు అంకితభావంతో హోంగార్డుగా విశిష్ట సేవలందించిన బెల్లంపల్లి సబ్‌యూనిట్‌కు చెందిన షైక్ ఖాదర్ అహ్మద్ (హెచ్‌జీ-841) ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శనివారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఖాదర్ అహ్మద్ అందించిన సేవలను అభినందించారు. ఆయనకు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ శాఖలో 21 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ పెద్దన్న, రమేష్, సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్ కుమార్, మంచిర్యాల జిల్లా హోంగార్డ్స్ ఇన్‌చార్జ్ ఏఆర్ఎస్ఐ బి. రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

కరువు భత్యంతో కూడిన 50 శాతం కోల్ మైన్స్ పెన్షన్ పెంపు కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కండి

బొగ్గు పెన్షనర్లకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపు

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): గత 28 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్‌ను కరువు భత్యంతో కలిపి చివరి వేతనంలో 50 శాతానికి పెంచాలని, కనీస పెన్షన్‌ను రూ.15 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై, కోల్ ఇండియా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు బొగ్గు పెన్షనర్లు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామంలో నిర్వహించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, పెన్షన్ పెంపు ప్రధాన డిమాండ్‌తో వచ్చే జనవరిలో న్యూఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంతో పాటు జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సమావేశం తీర్మానించింది. అదేవిధంగా సీపీఆర్ఎంఎస్ హెల్త్ కార్డు పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచాలని, 2017 నుంచి పెరిగిన రూ.20 లక్షల గ్రాట్యుటీని విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సొంత గృహాలు లేని విశ్రాంత ఉద్యోగులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించుకునేందుకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఏరియా ఆసుపత్రుల్లో విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్యసేవలు అందించాలని, గోల్డ్ కార్డు, షేక్ హ్యాండ్ కార్డులు కలిగిన ఉద్యోగులకు సైతం మందులు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని సమావేశం తీర్మానించింది. ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఉచిత ఆసరా పెన్షన్లు అందిస్తున్నప్పటికీ, వేలాది మంది బొగ్గు పెన్షనర్లు మాత్రం నెలకు కేవలం రూ.350 నుంచి రూ.1,000 లోపు అతి తక్కువ పెన్షన్‌తో జీవనం సాగిస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము వేసిన ఓట్లతో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఆరు నెలల పదవీకాలం పూర్తయినా, ఐదేళ్ల పదవీకాలం పూర్తయినా పెన్షన్లు అందుతున్నాయని, కొందరికి డబుల్ పెన్షన్లు కూడా లభిస్తున్నాయని పేర్కొన్నారు. అలాంటప్పుడు 35 సంవత్సరాల పాటు తమ రక్తాన్ని చెమటగా మార్చి, ప్రాణాలను పణంగా పెట్టి సింగరేణి సంస్థ అభివృద్ధికి సర్వస్వం ధారపోసిన బొగ్గు కార్మికులకు ఇంత తక్కువ పెన్షన్ చెల్లించడం ఎంతవరకు సమంజసమని మేధావులు, బుద్ధిజీవులు ఆలోచించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదారి నర్సయ్య, గౌరవ సలహాదారుడు ఎం. అంజన్న, కాసిపేట మండల సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మేడి చంద్రయ్య, చిందం బాపు, దాగం రాజలింగు, కోరుమా భీమయ్య, అనపర్తి రాజలింగు, ఎగిరే రాగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, సభ్యులు జై సింగరేణి.. సింగరేణి అమరవీరులకు జోహార్లు.. సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

కాంగ్రెస్, ప్రతిపక్ష,పార్టీల"సర్" దుష్ప్రచారంపై బిజెపి పాదయాత్ర

జిల్లా పార్టీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ పిలుపు

ఖానాపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) ప్రజాస్వామ్యాన్ని రూపుమాపి ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు హోటల్ సర్వే సర్ పై దుష్ప్రచారం చేస్తున్న అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీల తీరుపై నిర్మల్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్నట్లు జిల్లా పార్టీ బిజెపి అధ్యక్షులు రితిష్ రాథో డ్ తెలిపారు ఈ మేరకు ఖానాపూర్ బిజెపి పార్టీ కార్యాలయం లో ప్రజాస్వామ్య రక్షణ ర్యాలీ లో భాగంగా సర్ పైన కాంగ్రెస్ పార్టీ మిగతా ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారం పైన నవంబర్ 3న నిర్మల్ లో జరగబోయే ప్రజాస్వామ్య పరిరక్షణ మహా పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, జిల్లా కార్యదర్శి మధిరె శ్రీనివాస్, ఖానాపూర్ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, కిసాన్ మోర్చాజిల్లా అధ్యక్షులు జక్కుల సత్తయ్య, కౌన్సిలర్లు గుమ్ముల అశోక్, వివిధ మండలాధ్యక్షులు మోర్చా నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి

పదవీ విరమణ అనంతరం కుటుంబంతో ఆనందంగా గడపాలి: సీపీ అంబర్ కిషోర్ ఝా

37 ఏళ్ల పోలీసు సేవలందించిన ఏఎస్ఐ అబ్దుల్ జలీల్‌కు ఘన సన్మానం

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): పోలీసు అధికారులు తమ కుటుంబ సంక్షేమం కంటే సమాజ సంక్షేమానికే ప్రాధాన్యతనిస్తూ నిరంతరం విధులు నిర్వహిస్తారని, ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పోలీస్ శాఖలో 37 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐ మొహాద్ అబ్దుల్ జలీల్‌ను శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా ఆయనకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందుతున్న పోలీసు అధికారులు తమ సుదీర్ఘ సేవా కాలంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ విధులు నిర్వర్తించారని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించారని కొనియాడారు. వారి సేవలు, అంకితభావం భావితరాల పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక

శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ యోగా లేదా వ్యాయామం చేయాలని సూచించారు. కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతూ సుఖసంతోషాలతో ఆరోగ్యకరమైన, ఆనందమయ జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐలు శేఖర్, మల్లేశం, రమేష్, సీసీ సందీప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నవీన్, పదవీ విరమణ పొందిన అధికారి కుటుంబ సభ్యులు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత

సర్దార్ పటేల్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కృషి చేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని సర్దార్ పటేల్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు .సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాని కి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే దుకు అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంద ర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భారతదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీని ప్రతి సంవత్సరం జాతీయ ఐక్యత దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ పటేల్ జీవితం, నాయకత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. స్వాతం త్ర్యం అనంతరం దేశంలోని 565 సంస్థానాలను భారత యూనియ న్‌లో విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ముఖ్యంగా హైదరా బాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో, రజాకార్ల నిరంకుశ పాలనకు ముగింపు పలికి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ కల్పించడంలో ఆయన చూపిన దృఢమైన నాయకత్వం చిరస్మరణీయమని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలకు అనుగుణంగా కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో మెలుగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ పరస్పర స్నేహభావం, సోదరభావం, సహకారంతో ముందుకు సాగినప్పుడే శాంతియుత వాతావరణం నెలకొంటుందని తెలిపారు .జాతీయ ఐక్యత, సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, సర్దార్ పటేల్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కమిషనర్ సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కే. శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీ రవీందర్, ఏఆర్ ఏసీపీ ఆర్. ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ గోపి, ఆర్ఐలు దామోదర్, శేఖర్, పెద్దన్న, మల్లేశం, రమేష్, కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రామ్ ప్రసాద్, సీపీఓ సూపరింటెండెంట్లు మనోజ్, ఇంద్రసేనారెడ్డి, సందీప్, సంధ్య, సీసీ సందీప్, సీపీఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూలాయి వేడుకల్లో మున్సిపల్ కమిషనర్

కమిషనర్‌ను శాలువాతో సన్మానించిన కౌన్సిలర్, వార్డు ప్రజలు

ఆసిఫాబాద్ అక్టోబర్ 32 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జనకాపూర్ 1వ వార్డులో నిర్వహించిన భూలాయి వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్‌తో పాటు స్థానిక ప్రజలు కమిషనర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన భూలాయి వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ ఆచారాలను పాటి స్తూ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులతో కమిషనర్ కొద్దిసేపు ముచ్చటించారు. వార్డు ప్రజలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారుల మధ్య పరస్పర సత్సంబంధాలు పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని స్థానికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్, వార్డు ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

తిర్యాని అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) :మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలను శనివారం మండల అధ్యక్షుడు కోట్నాక గణపతి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుల గణపతి మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఆశయాలు ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆమె రాజకీయ చరిత్ర మరెందరికో బాటగా నిలిచిందని ఇందిరాగాంధీ 21 ఏళ్ల వయసులోనే అంటే 1938 కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకొని స్వాతంత్రం కోసం తనవంతుగా ఉద్యమాలు చేపట్టారు దేశ అత్యున్నత ప్రధాని పదవికి ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు భారతదేశంలో ఆమె ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివి దేశంమొత్తం ప్రజలకు అందించవలసిన సంక్షేమ పథకాలన్నీ అప్పట్నుంచే అమలు చేశారని ఒక చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నేటి ప్రజలలో ఆదరాభిమానాలు పార్టీపై ఉన్నాయని యువనేత రాహుల్ గాంధీ మరియు సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ – జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ సైతం రాంచందర్, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దే విజయ్, జిల్లాఎస్సి సెల్ ఉపాధ్యక్షులు పులి కొమురయ్య, సర్పంచ్ నైతాం మంగు, మండల స్పోక్ పర్సన్ కూన సురేష్, సేవాదళ్ మండల అధ్యక్షుడు శంకర్,కార్యదర్శులు కోవశంకర్, పుసాం రాజు సీనియర్ నాయకులు బుదే శేఖర్, , బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుదే రమేష్, బిసి సెల్ నాయకులు బుదేబానయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జంగ్బక మారుతి, మునంజం సతీష్ జలపతి రావు, రమటెంకి అనంతరావు, రొంపల్లి అధ్యక్షుడు పెండోర్ రాజు కేశవరావు, కార్తికేయ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

జాతీయ సమైక్యతకు పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయం

జీఎం మునిగంటి శ్రీనివాస్
శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఘనంగా
సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): జాతీయ సమైక్యతకు పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయం అని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ కొనియాడారు. భారత తొలి హోంమంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శనివారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో విడివిడిగా ఉన్న 550కుపైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. దేశ తొలి హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, స్వాతంత్ర్యం అనంతరం దేశ రక్షణ, సమగ్రతకు పటిష్టమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. సంస్థానాల విలీనంలో తన నాయకత్వ పటిమ, దృఢ సంకల్పంతో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. 2015 నుంచి ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, ఏరియా ఇంజనీర్ సురేష్, ఏజీఎం (ఫైనాన్స్) శ్రీధర్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, ఏరియా సర్వేయర్ నర్సింగరావు, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, లా ఆఫీసర్ మల్లేష్, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, పిట్ సెక్రటరీ సందీప్‌తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

దేశ భద్రత, సమగ్రతను కాపాడుతాం...

బెజ్జూర్ 31అక్టోబర్ (ప్రజాజ్యోతి): మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయంలో శనివారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా దేశ భద్రత, సమగ్రతను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. దేశ ఐక్యత చాటుతు. సమైక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తూ, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామెహన్ సిబ్బంది పాల్గొన్నారు.

40 ఏళ్ల పాటు సింగరేణికి విశిష్ట సేవలు

ముగ్గురు ఉద్యోగులకు ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో
ఘనంగా పదవీ విరమణ సన్మానం

మంచిర్యాల, 31, అక్టోబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ ఓసీపీలో ముగ్గురు సింగరేణి ఉద్యోగుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని శ్రీరాంపూర్ బ్రాంచ్ ఐఎన్‌టీయూసీ--ఎస్‌సీఎంఎల్‌యూ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్‌పీ ఓసీపీ-2 పిట్ సెక్రటరీ వోరెం జగన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. సింగరేణి సంస్థలో సుమారు 40 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందిస్తూ సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వెంకన్న (ఈపీ ఆపరేటర్), ఎన్.వి. రావు (ఫిట్టర్), వీరన్న (ఈపీ ఆపరేటర్) పదవీ విరమణ పొందిన సందర్భంగా వారి సేవలను నాయకులు కొనియాడారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ తోటి కార్మికులు, అధికారుల మన్ననలు పొందిన ఈ ముగ్గురు ఉద్యోగులు ఇతరులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ సంస్థ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ శ్రీరాంపూర్ ఏరియా సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు, శీలం చిన్నయ్య, సెంట్రల్ సెక్రటరీలు ఉయ్యాల కుమారస్వామి, జీవన్ జోయల్, ఎన్. సదయ్య, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి గొపతి రమేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బియ్యాల తిరుపతి, కందుల శంకరయ్య, మగ్బుల్ ఉసేన్, వి. మదన్, పరమేశ్, యాదగిరి, గాదె శ్రీనివాస్, రాజకుమార్, కె. లక్ష్మీనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కుమారి గ్రామంలో ఐఏఎస్, ఐపీఎస్ శిక్షణాధికారుల బృందం పర్యటన

--ఐదు రోజుల పాటు ప్రభుత్వ పథకాలు, విద్యా, పారిశుధ్యంపై క్షేత్రస్థాయి అధ్యయనం

--లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వివరాల సేకరణ.. ప్రభుత్వానికి సమగ్ర నివేదిక

నేరడిగొండ, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): మండలంలోని కుమారి గ్రామానికి ఐఏఎస్, ఐపీఎస్‌తో పాటు ఇతర సివిల్ సర్వీసెస్ శిక్షణాధికారుల బృందం శనివారం చేరుకున్నారు. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 4వ తేదీ వరకు ఐదు రోజుల పాటు గ్రామంలో బస చేసి, వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, సంక్షేమ పథకాల అమలు తీరు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల పై క్షేత్రస్థాయిలో సమగ్ర అధ్యయనం చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించడంతో పాటు, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు, అవసరాలను తెలుసుకోనున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉపసర్పంచ్ ఆడెపు రవి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శిక్షణాధికారుల బృందానికి గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు.

ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పణ

ఐదు రోజుల పర్యటనలో భాగంగా గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వ పాఠశాలలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తదితర అంశాలను బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించనుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు ఏ మేరకు చేరుతున్నాయి? వాటి ద్వారా ప్రజల జీవన ప్రమాణాల్లో ఎలాంటి మార్పులు వచ్చాయి? గ్రామంలో ఇంకా ఎలాంటి మౌలిక

వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు అవసరమనే అంశాలపై ప్రజలతో ముఖాముఖి చర్చించి వివరాలు సేకరించనున్నారు. గ్రామంలోని సమస్యలు, అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, ఐదు రోజుల అధ్యయనం అనంతరం సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు శిక్షణాధికారులు తెలిపారు.

పాల్గొన్న శిక్షణాధికారులు, అధికారులు

ఈ పర్యటనలో శిక్షణాధికారులు మనీషా నహోరా (ఐపీఎస్), ప్రద్యుమన్ సింగ్ బిట్టు (ఐఎఫ్ఎస్), అక్షయ్ కుమార్ శర్మ (ఐఎస్ఎస్), అనురాగ్ విమల్ వర్మ (ఐఎస్ఎస్), మోహిత్ అగర్వాల్ (ఐఎఫ్ఎస్) పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎం. గంగాసాగర్ రెడ్డి, డీపీఎం (డీఆర్డీఏ) కే. వెంకట సాయి ప్రసాద్, ఏపీఎం జి. వెంకట్ రెడ్డి, ఏఈవో స్రవంతి, పంచాయతీ కార్యదర్శి దత్తహరి, గ్రామ వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేసుల దర్యాప్తులో జాప్యం వద్దు

జైపూర్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీసీపీ భాస్కర్

జైపూర్ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి కేసుల దర్యాప్తును వేగవంతం చేసి పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పోలీసులను ఆదేశించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం జైపూర్ ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు.డివిజన్ పరిధిలో నమోదైన కేసులు దర్యాప్తు పురోగతి నిందితుల అరెస్టులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల స్థితిగతులపై సమీక్షించారు.రౌడీషీటర్లు హిస్టరీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో ఏసీపీ వెంకటేశ్వర్లుతో పాటు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మద్యం మత్తులో పాఠశాల విద్యార్థులను తరలిస్తున్న డ్రైవర్‌పై డీడీ కేసు

ఓవర్‌లోడ్ ప్రయాణికుల వాహనాలపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

మంచిర్యాల, 31,అక్టోబర్ (ప్రజాజ్యోతి): వాహనాల సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మంచిర్యాల పట్టణంలోని వేమ్‌పల్లి ప్రాంతంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హన్మాన్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాల సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, ముఖ్యంగా విద్యార్థులను తరలించే వాహనాల విషయంలో ప్రత్యేక అప్రమత్త అవసరమని భావించి ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో పాఠశాల విద్యార్థులను తరలిస్తున్న ఓ డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సదరు డ్రైవర్‌పై డీడీ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హన్మాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. వాహన సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, విద్యార్థులను ప్రమాదకర పరిస్థితుల్లో తరలించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై నిరంతరం తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

37 ఏళ్ల సింగరేణి సేవలకు ఘన వీడ్కోలు

పదవీ విరమణ పొందిన ఏజిఎం మహేందర్‌కు సన్మానం

జైపూర్, అక్టోబర్ 31: ప్రజా జ్యోతి సింగరేణి సంస్థలో 37 ఏళ్లపాటు వివిధ హోదాల్లో సేవలందించి పదవి విరమణ పొందుతున్న ఎజిఎం ఈ అండ్ ఎం మహేందర్ కు ఘన సన్మానం చేశారు.జైపూర్ మండలంలోని సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ లో ఎస్టీపీపీ పరిపాలనా భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి జీఎం (టీసీఎస్) వి.వి. సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహేందర్ సేవలను కొనియాడారు.అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి ఏజీఎం స్థాయికి చేరడం అభినందనీయమన్నారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు ఎస్టీపీపీ లో ఎఫ్‌జీడీ నిర్మాణ పనుల పురోగతికి ఆయన అందించిన సేవలను అధికారులు గుర్తుచేసుకున్నారు.అనంతరం మహేందర్ ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక పూలమొక్క అందజేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు కార్మిక సంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొని ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

వెడ్మ రాము సేవలు చిరస్మరణీయం

39వ వర్ధంతి సందర్భంగా స్మారక స్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐటీడీఏ పీఓ మంద మకరందు

తిర్యాణి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): గిరిజన నాయకుడు వెడ్మ రాము సేవలు చిరస్మరణీయమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అన్నారు. మండలంలోని ఎద్దులపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన వెడ్మ రాము 39వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని స్మారక స్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు.గ్రామానికి చేరుకున్న పీఓకు గిరిజనులు తమ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పీఓ గిరిజన సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను గుర్తుచేశారు. ఆదివాసీల అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాలని సూచించారు.అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన పీఓ గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగు నీరు, రహదారులు, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పీఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, అధికారులు, గ్రామ పెద్దలు, గిరిజన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిట్టీల డబ్బుల కోసం పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా!

రూ.2 కోట్లు తీసుకుని వెళ్లిపోయిందని రంకా కళ్యాణిపై ఆరోపణలు

తమ కష్టార్జిత సొమ్ము తిరిగి ఇప్పించాలని బాధితుల డిమాండ్

ఆసిఫాబాద్ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి చిట్టీల నిర్వహణ పేరుతో ప్రజల నుంచి సుమారు రూ. 2 కోట్లు వసూలు చేసి రంకా కళ్యాణి వెళ్లిపోయిందని ఆరోపిస్తూ బాధితులు ఆందోళనకు దిగారు. తమకు రావాల్సిన డబ్బులు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు.చిట్టీలపై నమ్మకంతో ప్రతి నెలా క్రమం తప్పకుండా డబ్బులు చెల్లించామని బాధితులు తెలిపారు. చిట్టీల గడువు ముగిసినా తమకు రావాల్సిన సొమ్ము అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి సంపాదించిన డబ్బులను చిట్టీల్లో పెట్టామని, ప్రస్తుతం ఆ సొమ్ము చేతికి అందక కుటుంబ అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.ఈ నేపథ్యంలో బాధితులంతా ఏకమై పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని తమకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. రంకా కళ్యాణిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తమ డబ్బులు తిరిగి ఇప్పించేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితుల ఫిర్యాదుపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

దేశ ఐక్యతకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

కలెక్టరేట్‌లో జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్, అక్టోబర్ 31 ప్రజా జ్యోతి దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో కలెక్టర్ జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. భారతదేశం విభిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమని పేర్కొన్నారు. ఇలాంటి వైవిధ్యం ఉన్న దేశంలో ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. దేశ భద్రతతో పాటు అంతర్గత భద్రత పరిరక్షణలో ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. దేశ ఐక్యతను బలోపేతం చేయడమే జాతీయ ఐక్యత దినోత్సవం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు తో పాటు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పిల్లల రక్షణపై న్యాయ అవగాహనలి

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

కెరమెరి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి బాలల హక్కులు, వ్యక్తిగత భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. లీగల్ లిటరసీ క్యాంపులలో భాగంగా 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' పేరుతో జోడేఘాట్, కెరమెరి జెడ్పీహెచ్ఎస్, మోడి ఆశ్రమ పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా పోక్సో చట్టం--2012పై విద్యార్థులకు వివరించారు. బాలలపై జరిగే లైంగిక వేధింపులు, దాడుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టంలో ఉన్న నిబంధనలు, నేరాలకు విధించే శిక్షలు, బాధిత పిల్లలకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తి అనూష విద్యార్థులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను వివరించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు వెంటనే తెలియజేయాలని సూచించారు. బాలల హక్కులు, వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కెరమెరి పోలీస్‌స్టేషన్ ఎస్సై కె.రాజు మాట్లాడుతూ బాలలపై జరిగే నేరాల నియంత్రణలో పోలీసుల పాత్రను వివరించారు. ఏదైనా వేధింపులు లేదా ఇబ్బందులు ఎదురైతే వాటిని దాచిపెట్టకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

కెరమెరి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి కెరమెరి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ ఐక్యతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా సమైక్యతతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి)దేశ ఐక్యత, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ జాతీయ ఐక్యత ప్రతిజ్ఞను అధికారులతో చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, డిఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ, జిల్లా అధికారులు మనోహర్, సునీత కుమారి, కలిం, రామరావు, కలెక్టరేట్ వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, న్యాయవాదులు, పాల్గొన్నారు.

హైదరాబాద్ ప్రయాణికులకు ఆర్టీసీ కొత్త సౌకర్యం

సోమగూడెం నుంచి హైదరాబాద్‌కు బోర్డింగ్ పాయింట్

ఆసిఫాబాద్, అక్టోబర్ 31 ప్రజా జ్యోతి హైదరాబాద్‌కు వెళ్లే ఆసిఫాబాద్ ప్రాంత ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రయాణికుల సౌకర్యార్థం సోమగూడెంలో కొత్త బోర్డింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆసిఫాబాద్ డిపో మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. ప్రయాణికులు టికెట్ రిజర్వేషన్ సమయంలో సోమగూడెం బోర్డింగ్ పాయింట్‌ను ఎంపిక చేసుకొని అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణించవచ్చని పేర్కొన్నారు.అదేవిధంగా హైదరాబాద్ నుంచి ఆసిఫాబాద్‌కు వచ్చే ప్రయాణికుల కోసం జేబీఎస్, కార్ఖానా, లాల్‌బజార్, లోత్కుంట, అల్వాల్, హకీంపేట్, తూంకుంట, షామీర్‌పేట్ ప్రాంతాల్లో బోర్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రయాణికులకు బస్సు ఎక్కేందుకు మరింత సౌకర్యం కలగనుంది.ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మొబైల్ లేదా ఇంటర్నెట్‌లో ముందస్తుగా టికెట్లు రిజర్వేషన్ చేసుకోవచ్చని డిపో మేనేజర్ సూచించారు. ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆశ్రమ పాఠశాలలో విద్య, భోజనంపై ఐటీడీఏ పీఓ పరిశీలన

విద్యార్థులతో కలిసి భోజనం.. బోధనా పద్ధతులపై ఆరా

తిర్యాణి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలను శనివారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు సందర్శించారు. ముందుగా భోజన మెనూ, వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యత, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయులు అనుసరిస్తున్న ఆధునిక బోధనా పద్ధతులను పరిశీలించారు. విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేలా బోధించాలని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని సూచించారు.అనంతరం కంప్యూటర్ గది, పాఠశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, పారిశుధ్య ప్రమాణాలను నిరంతరం పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రగతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

దివ్యాంగులు సహాయ ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ అక్టోబర్ 31 ప్రజా జ్యోతి దివ్యాంగులకు ఉచితంగా అందించిన సహాయ ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో సాయి స్వస్థ వెల్నెస్ సెంటర్-కాగజ్ నగర్ ఆధ్వర్యంలో జైపూర్ ఫూట్ క్యాంప్ గోడ ప్రతులను సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాయి స్వస్థ వెల్నెస్ సెంటర్ వారు దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, కృత్రిమ చేతులు, ఊత కర్రలు, నడక సహాయకాలు, ఆర్థోపెడిక్ బూట్లు, సహాయ బెల్టులు, వినికిడి పరికరాలు, ఇతర సహాయ ఉపకరణాలను అందిస్తున్నారని, వీటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయి స్వస్థ వెల్నెస్ సెంటర్- కాగజ్ నగర్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం విక్రయ ధరలను తప్పనిసరిగా ప్రదర్శించాలి

నిర్ణీత గరిష్ఠ ధరలకు మించి విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్

మంచిర్యాల,31, అక్టోబర్ (ప్రజాజ్యోతి):బియ్యం విక్రయదారులు తమ విక్రయ కేంద్రాల్లో వివిధ రకాల బియ్యం గరిష్ఠ విక్రయ ధరల వివరాలను ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా తప్పనిసరిగా ప్రదర్శించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్ ఆదేశించారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఉన్న శ్రీనాథ్ ట్రేడర్స్, హరి ఓం ట్రేడర్స్, మహేశ్వరి ట్రేడర్స్ బియ్యం విక్రయ దుకాణాలను డీటీ, ఆర్ఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బియ్యం విక్రయ కేంద్రాల్లో వివిధ రకాల బియ్యం గరిష్ఠ విక్రయ ధరలను తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు. వినియోగదారులకు ధరలపై స్పష్టమైన అవగాహన కల్పించేలా ధరల పట్టికలను అందరికీ కనిపించే ప్రదేశాల్లో ప్రదర్శించాలని తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ఠ విక్రయ ధరల ప్రకారం బీపీటీ బియ్యం కిలో రూ.66, తెలంగాణ సోనా/హెచ్ఎంటీ బియ్యం కిలో రూ.74, జైశ్రీరామ్ బియ్యం కిలో రూ.79కు మించి విక్రయించరాదని స్పష్టం చేశారు. హోల్‌సేల్ వ్యాపారులు, కిరాణా వర్తకులు, మిల్లర్లు, బియ్యం విక్రయదారులందరూ ఈ ధరలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.నిర్ణీత గరిష్ఠ ధరలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించే వారిపై నిత్యావసర వస్తువుల చట్టం--1955 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యాపారులు నిబంధనలను పాటించాలని ఆయన సూచించారు.ఈ తనిఖీల కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

పారిశ్రామికాభివృద్ధి, నైపుణ్య మానవ వనరులే దేశ ఆర్థిక ప్రగతికి కీలకం

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ.. ఉపాధి కల్పనే ప్రభుత్వ ధ్యేయం

జాతీయ సదస్సులో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల , 31,అక్టోబర్ (ప్రజాజ్యోతి): దేశ ఆర్థిక ప్రగతికి పారిశ్రామికాభివృద్ధి, నైపుణ్యం కలిగిన మానవ వనరులే కీలకమని రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నైపుణ్య శిక్షణ అందించి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ స్వర్ణోత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో మంత్రి పాల్గొని ప్రసంగించారు. 'ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి, ప్రజా విధానాలు' అనే అంశంపై జరిగిన చర్చల్లో దేశ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అవసరమైన కీలక అంశాలను వివరించారు.దేశం స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించాలంటే అభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాల ప్రజలకు చేరాలని మంత్రి అన్నారు. ఆర్థిక వృద్ధి అంటే కేవలం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) పెరగడం మాత్రమే కాదని, ప్రజల ఆదాయాలు మెరుగుపడటం, యువతకు ఉపాధి అవకాశాలు పెరగడం, ప్రభుత్వానికి అధిక ఆదాయం సమకూరడం తద్వారా సంక్షేమ కార్యక్రమాలకు మరిన్ని నిధులు అందుబాటులోకి రావడమని వివరించారు. దేశ ఆర్థికాభివృద్ధిలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే ఏటా 8 శాతం స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం పరిశోధన, నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణతో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఈ పరిణామాలకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడమే

లక్ష్యంగా ప్రభుత్వం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను అభివృద్ధి చేస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని, ఇందుకోసం దాదాపు రూ.4 వేల కోట్ల పెట్టుబడితో ఆధునిక శిక్షణ సదుపాయాలు కల్పించామని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి రాష్ట్రంలో మరో 54 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను ముందుగానే గుర్తించి, వాటికి అనుగుణంగా శిక్షణ పాఠ్యప్రణాళికలను రూపొందించామని చెప్పారు. పరిశ్రమల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి వారి అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించడంతోపాటు, బోధనా సిబ్బందికి కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ అందిస్తున్నామన్నారు. గతంలో విద్యాసంస్థల్లో అందించే శిక్షణకు, పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలకు మధ్య ఉన్న అంతరాన్ని తొలగించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమని వివరించారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో వృద్ధాప్య జనాభా పెరుగుతున్న నేపథ్యంలో నైపుణ్యం కలిగిన కార్మికులకు డిమాండ్ పెరుగుతోందని మంత్రి తెలిపారు. ఆయా దేశాల్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలతోపాటు స్థానిక భాష, పని సంస్కృతి, క్రమశిక్షణ వంటి అంశాలపై కూడా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాల్లో లభించే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా యువత సిద్ధం కావాలని సూచించారు విదేశీ ఉద్యోగాల ద్వారా యువతకు మెరుగైన ఆదాయం లభించడంతోపాటు, వారు స్వదేశానికి పంపించే నగదు దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా దోహదపడుతుందని అన్నారు. విదేశాల్లో ఉద్యోగాలు సాధించే భారతీయుల సంఖ్య పెరిగితే అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం మరింత బలోపేతమవుతాయని అన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒకే నైపుణ్యంతో కొనసాగడం సాధ్యం కాదని, యువత నిరంతరం కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని మంత్రి సూచించారు. చదవడం, కొత్త విషయాలు నేర్చుకోవడం, తమ వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఈ లక్షణాలను పెంపొందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు.గత ఐదు దశాబ్దాలుగా మానవ వనరుల అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాల ద్వారా సేవలందిస్తున్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థను మంత్రి అభినందించారు. ఇలాంటి సంస్థలు మరిన్ని ఏర్పడాలని, పరిశోధన, విజ్ఞాన మార్పిడి, అనుభవాల పంచుకోవడం ద్వారా దేశాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు దేశం, సమాజం, భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకుడు, మాజీ వైస్ ఎంపీపీ బెన్వర్ గంగారెడ్డి తో పా టు ముక్తాపూర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకు డు ముత్యాల కిష్టన్న, సురే ష్‌లు బీఆర్ఎస్ పార్టీలో చే రారు. మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వాన్ని బ లపరుస్తూ శనివారం ఆది లాబాద్‌లోని బీఆర్ఎస్ పా ర్టీలో వారు చేరగా, జోగు రా మన్న పార్టీ కండువాలు క ప్పి సాదరంగా ఆహ్వానించా రు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, రైతాంగం తీవ్ర నష్టాలను ఎ దుర్కొంటోందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రై తుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న రైతు గర్జన కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలి పారు.జోగు రామన్న మా ట్లాడుతూ నరేంద్ర మోదీ ని యోజకవర్గంలోనే జరిగిన టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఓటమి పాల య్యారని పేర్కొన్నారు. ఆది లాబాద్‌లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వమని చెప్పుకుంటు న్నప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యే లు ఉన్నా అభివృద్ధి పను లు ఆశించిన స్థాయిలో జర గడం లేదని విమర్శించారు.గాడ్‌చంద్ నుంచి ఆదిలాబా ద్, జైనథ్, బేల మీదుగా రా వాల్సిన రైల్వే లైన్‌ను ముక్కుడుబంద్ మీదుగా లింక్ చేయడం పట్ల ఆయన అ భ్యంతరం వ్యక్తం చేశారు.ఈ మార్పుతో ఆదిలాబాద్ ప్రాం త ప్రజలకు కలిగే ప్రయోజ నాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైల్వే లైన్ ను ఆదిలాబాద్, జైనథ్, బే ల మీదుగా తీసుకొచ్చేందు కు ఎంపీ, ఎమ్మెల్యేలు తక్ష ణమే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తి డి తీసుకురావాలనికోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అ

ధ్యక్షుడు అజయ్, విజ్జగిరి, సాజితోద్దీన్, నారాయణ, గౌస్, ఆప్కామ్ గంగయ్య, అడపా తీర్పతి, కోరెడ్డి ప్రవీ ణ్, లక్ష్మణ్, సురేందర్, తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోల్ మైన్స్ పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ శిబిరాలు

నవంబర్ 1 నుంచి డీఎల్‌సీ క్యాంపెయిన్--5.0 ప్రారంభం

ఏడు ఏరియాల్లో ప్రత్యేక శిబిరాలు..

పెన్షనర్లు నాలుగు రకాల పత్రాలు తీసుకురావాలి

మంచిర్యాల, 31,అక్టోబర్ (ప్రజాజ్యోతి): సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, కోల్ మైన్స్ పెన్షనర్ల సౌకర్యార్థం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్‌సీ) క్యాంపెయిన్--5.0 నిర్వహణకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) గోదావరిఖని రీజియన్ లో ఏర్పాట్లు చేపట్టింది. నవంబర్ 1 నుంచి 30 వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని సింగరేణి ఏడు ఏరియాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయనున్నారు. పెన్షనర్లు తమ జీవిత ధ్రువీకరణ పత్రాలను సులభంగా, ఉచితంగా డిజిటల్ విధానంలో సమర్పించుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.సీఎంపీఎఫ్ఓ ప్రధాన కార్యాలయం అక్టోబర్ 30న జారీ చేసిన ఆదేశాల మేరకు గోదావరిఖని ప్రాంతీయ కార్యాలయ ప్రాంతీయ కమిషనర్ డాక్టర్ గోవర్ధన్ కాంతేపూడి అక్టోబర్ 31న సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఏరియాల వారీగా శిబిరాల తేదీలను ప్రకటించారు. నవంబర్ 2, 3 తేదీల్లో మందమర్రి ఏరియాలో, నవంబర్ 4, 5 తేదీల్లో శ్రీరాంపూర్ ఏరియాలో, నవంబర్ 9, 10 తేదీల్లో రామగుండం ఏరియా లో, నవంబర్ 11, 12 తేదీల్లో భూపాలపల్లి ఏరియాలో, నవంబర్ 16, 17 తేదీల్లో బెల్లంపల్లి ఏరియా గోలేటిలో నవంబర్ 18, 19 తేదీల్లో రామగుండం ఏరియాలో, నవంబర్ 23 నుంచి 25 వరకు రామగుండం ఏరియాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. అదేవిధం గా నవంబర్ 3 నుంచి 30వ తేదీ వరకు గోదావరిఖని ప్రాంతీయ కార్యాలయం లోనూ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ శిబిరాలకు వచ్చే పెన్షనర్లు తప్పనిసరిగా తమ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ (పీపీఓ) కాపీ, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్‌ను తీసుకురావాలని అధికారులు సూచించారు. సమీపంలోని డీఎల్‌సీ కేంద్రాల్లో డిజిటల్ జీవన్ ప్రమాణ్ పత్రాన్ని సమర్పించుకునేలా సంబంధిత గనుల అధికారులు పెన్షనర్లకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈ మేరకు సింగరేణి సీఎండీ కార్యాలయం, డైరెక్టర్ (పర్సనల్), అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు ఉత్తర్వుల ప్రతులను పంపించారు. శిబిరాల నిర్వహణకు తగిన ప్రదేశాలను కేటాయించడంతో పాటు, సంబంధిత అధికారుల ద్వారా పెన్షనర్లకు ముందస్తు సమాచారం అందించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.వృద్ధాప్యంలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు, వితంతు పెన్షనర్లు జీవిత ధ్రువీకరణ పత్రాల సమర్పణ కోసం ఇబ్బందులు పడకుండా ఈ ప్రత్యేక క్యాంపెయిన్ ఉపయోగపడనుంది. పెన్షనర్లు తమకు సమీపంలోని కేంద్రాల్లో నిర్ణీత తేదీల్లో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

అన్నాచెల్లెళ్ల రాజకీయం కోసం ఆదిలాబాద్ ను ఆగం చేస్తున్నారు

కేటీఆర్,కవిత వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆదిలాబాద్ జిల్లాకు చేసిందేమిటి

చనాక-కోరాట, కుప్టీ, రిజర్వాయర్, చిక్ మాన్ ప్రాజె క్టుల కోసం ఎన్ని నిధులు కేటాయించారు

సిరిసిల్ల సిద్దిపేట గజ్వేల్- ఆదిలాబాద్ , బోథ్ నియోజకవర్గాల అభివృద్ధి నిధుల కే టాయింపు పైన బహిరంగ చర్చకు సిద్ధమా?

అదిలాబాద్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతనే కేటీఆర్ జిల్లాలో పర్యటించాలి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి) గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఆదిలా బాద్ జిల్లా ప్రజలకు కేటాయించిన నిధులపై, సిద్దిపేట సిరిసిల్ల గజ్వేల్ నియోజక వర్గాల నిధులపై శ్వేతపత్రం విడుదల చేసిన తర్వాతే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించాలని, లేకపోతే ఆది లాబాద్ జిల్లా ప్రజలకు క్ష మాపణలు చెప్పాలని కాంగ్రె స్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారు.కల్వకుంట్ల కుటుంబ పంపకాల గొడవను రాష్ట్ర ప్రజల గొడవగా చిత్రీకరించే ప్రయత్నం కేటీఆర్, కవిత చేస్తున్నారని, ఆధిపత్యం కోసం అన్నా చెల్లెలు చేస్తున్న రాజకీయ యాత్రలో ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఆగం కావద్దని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ కరువు నివార ణకు, రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లిస్తుందని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కరువు నివారణ చర్యల కోసం తీసుకురావాల్సిన నిధులపై కలిసి పోరాటం చేయాల్సింది పోయి, రైతులతో రాజకీయం చేయడానికి కేటీఆర్ ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో నిరుద్యోగ యువత ను తయారు చేసింది గత ప్రభుత్వమేనని, ఆ ప్రభుత్వ హయాంలో ఆదిలాబాద్ జిల్లాకు న్యాయంగా దక్కవల సిన గిరిజన యూనివర్సిటీ, కేంద్ర ప్రభుత్వం జారీ చేసే రూసా పథకంలో భాగంగా రావలసిన యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల, టెక్స్ టైల్ పార్క్ రాకుండా అడ్డు

కున్నది కేటీఆర్ అని దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సాగు తాగునీటి రంగంలో చనాక కోరాట ప్రాజెక్టు, కుప్టీ రిజర్వాయర్లకు నిధులు ఇవ్వకుండా రైతులను అరిగోస పెట్టింది బిఆర్ఎస్ పార్టీ అని తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లాను విద్యాపరంగా, వైద్యపరంగా, పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, సాగునీటి రంగంలో, చివరికి పర్యాటక రంగంలో కూడా వెనక్కి నెట్టింది గత ప్రభు త్వమేనని, ఆదిలాబాద్ జి ల్లా ఎమ్మెల్యేలకు గత ప్రభు త్వాల్లో సరైన గుర్తింపు ఇ వ్వకపోగా నేడు ఇక్కడ యాత్రలు చేయడం హాస్యాస్పదమని,దీనికి మొదలు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్య వసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్రార్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహాదాస్, ఆత్మ డైరెక్టర్ రహీ ముద్దీన్, అబూద్, మాజీ ఎంపిటిసి శేఖర్, రజియా బేగం, నాజర్ అహ్మద్, సీనియర్ వార్డు సభ్యులు షేక్ షాకీర్, మండల అధికార ప్రతినిధి అచ్యుతానంద రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు హాలీమోద్దిన్, నీరజ, పలువురు నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

గులాబీ దళంలో కొత్త జోష్

భార్గవ్ దేశ్‌పాండే చేరిక తో ఆదిలాబాద్ బీఆర్ఎస్‌లో నూతన ఉత్సాహం..

పార్టీలోకి మరికొందరి చేరిక లతో మారుతున్న రాజకీయ సమీకరణాలు

నేడుఆదిలాబాద్‌కు కేటీఆర్ రాకతో శ్రేణుల్లో సందడి...

మాజీ మంత్రి జోగు రామన్న అనుభవం...యువ నాయకత్వంతో ముందుకు....

రానున్న ఎన్నికల వరకు పా ర్టీ బలోపేతంపై గులాబీ నేత ల దృష్టి...

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో గులాబీ పార్టీ మరోసారి చర్చనీయాంశంగా మారుతోంది. కొంతకాలంగా రాజకీయ పరిణామాల నేపథ్యంలో స్తబ్దంగా కనిపించిన భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణుల్లో తాజాగా కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ముఖ్యంగా మాజీ డిసిసి అధ్య క్షుడు, సీనియర్ కాంగ్రెస్ పా ర్టీ నాయకుడు భార్గవ్ దేశ్ పాండే రాజకీయ కార్యకలా పాలు, పార్టీలోకి మరికొందరి చేరికలు, ఆదివారం బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్య క్షుడు కేటీఆర్ ఆదిలాబాద్‌కు రానున్న నేపథ్యంలో జిల్లా రాజకీయ వర్గాల్లో ఆసక్తి కరచర్చ సాగుతోంది. గతంలో మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వంలో జిల్లాలో బలమైన రాజకీయ ము ద్ర వేసిన గులాబీ పార్టీకి యువ నాయకత్వం తోడవుతుండటం ప్రాధాన్యత సంత రించుకుంది. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టే కార్య క్రమాలు ఎలా ఉండబోతున్నాయనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

భార్గవ్ దేశ్‌పాండే చేరిక తో కొత్త ఉత్సాహం

ఆదిలాబాద్ రాజకీయాల్లో భార్గవ్ దేశ్‌పాండే పేరు ప్రస్తుతం బీఆర్ఎస్ వర్గాల్లో ప్రధానంగా వినిపిస్తోంది. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ నాయకులు, కార్య కర్తలతో సంబంధాలను బలోపేతం చేసుకునే ప్రయత్నాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. యువతను పార్టీ వైపు ఆకర్షించడంతో పాటు క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం ద్వారా పార్టీకి కొత్త ఊపు తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనిపిస్తోంది. అనుభవజ్ఞులైన నాయ కులతోపాటు కొత్తతరం నాయకులు ముందుకు రావడం పార్టీ భవిష్యత్తుపై కార్య కర్తల్లో ఆశలు పెంచుతోంది. ముఖ్యంగా భార్గవ్ దేశ్‌పాండే చేరికతో పార్టీ కార్యకలా పాలు మరింత విస్తరిస్తాయనే అభిప్రాయం గులాబీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

గులాబీ గూటికిమరికొందరు

బీఆర్ఎస్‌లోకి మరికొందరు చేరుతుండటం స్థానిక రాజకీయాల్లో చర్చకుదారితీస్తోంది. కొత్తగా పార్టీలోకి వస్తున్న వారిని కలుపుకొని ముందుకు సాగడం ద్వారా క్షేత్ర స్థాయిలో పార్టీ బలాన్ని పెంచుకునే అవకాశముందని నాయకులు భావిస్తున్నారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తరించడం, పాత కార్యకర్తల ను తిరిగి క్రియాశీలకం చేయడం, కొత్తవారికి అవకాశాలు కల్పించడం వంటి అంశాలు కీలకంగా మారను న్నాయి. అయితే ఈ చేరికలు పార్టీ సంస్థాగత బలంపై ఎంతవరకు ప్రభావం చూపుతాయనేది రానున్న రోజుల్లో తేలనుంది.

జోగు రామన్న అనుభవం.. యువ నాయకత్వంతో ముందుకు....

ఆదిలాబాద్ జిల్లాలో బీఆర్ ఎస్ రాజకీయ ప్రస్థానంలో మాజీ మంత్రి జోగు రామన్నకు ప్రత్యేకస్థానం ఉంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం, కార్యకర్తలతో ఉన్న పరిచయాలు పార్టీకి ముఖ్యమైన బలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో భార్గవ్ దేశ్‌పాండే వంటి కొత్తతరం నాయకులు చురుగ్గా వ్యవహరించడం రాజకీయంగా ఆసక్తి కలిగిస్తోంది. సీనియర్ నాయకుల అనుభవానికి యువ నా యకత్వం తోడైతే పార్టీ కార్యకలాపాలు మరింత వేగ వంతమయ్యే అవకాశముందని గులాబీ వర్గాలు భావి స్తున్నాయి. పాత, కొత్త నాయకులను సమన్వయం చే సుకుంటూ ముందుకు సాగడం పార్టీ ముందున్న ప్రధాన సవాలుగా కనిపిస్తోంది.

నేడు కేటీఆర్ రాకతో రాజకీయ సందడి....

ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రైతు గర్జన బహిరంగ స భపై బీఆర్ఎస్ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానుండటంతో సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 50 వేల మందిని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పార్టీ నాయకులు వెల్ల డించారు. మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ ఎంపీ బాల్క సుమన్, భార్గవ్ దేశ్ పాండే తదితరులు సభ ఏర్పాట్లలో నిమజ్ఞమవుతున్నారు. ఈ సభ ద్వారా జిల్లాలో పార్టీ శ్రేణులకు కొత్త దిశానిర్దేశం చేసే అవకాశముంది.

రైతు సమస్యలే ప్రధాన అస్త్రం

జిల్లాలో నెలకొన్న కరువు, వ్యవసాయ సమస్యలను ప్రధాన అంశంగా చేసుకొని బీఆర్ఎస్ రైతు గర్జన సభ నిర్వహిస్తోంది. వర్షాభావ ప రిస్థితులు, పంట నష్టాలు, రైతుల ఆర్థిక ఇబ్బందులను ప్రస్తావిస్తూ ఆదిలాబాద్‌ను కరవు ప్రభావిత జిల్లాగా ప్రకటించాలని పార్టీ డిమాండ్ చేస్తోంది. పంటలు నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించాలని మాజీ మంత్రి జోగు రామన్న కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం తో పాటు జిల్లాలో పార్టీ రాజకీ య కార్యకలాపాలను విస్తరించేందుకు ఈ సభను వేదికగా ఉపయోగించు కోవాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

చేరికలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి

భార్గవ్ దేశ్‌పాండే అక్టోబరు 25న హైదరాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన గతంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయనతోపాటు అనుచరులు కూడా గులాబీ గూటికి

చేరారు. నవం బరు ఒకటిన జరిగే రైతు గర్జ న సభలో మరికొందరు కాం గ్రెస్ పార్టీనాయకులు, ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్‌లో చేరే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ చేరికలు జరిగితే స్థానిక రాజకీ య సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముంది. అయితే ఎంతమంది, ఎవరె వరు చేరతారనే విషయంలో సభ వరకు స్పష్టత రావాల్సి ఉంది.

మారనున్న రాజకీయ సమీ కరణాలు?

ఆదిలాబాద్ నియోజకవ ర్గంలో కాంగ్రెస్, బీజేపీ, బీ ఆర్ఎస్ మధ్య రాజకీయ పోటీ కొనసాగుతున్న నేప థ్యంలో భార్గవ్ దేశ్‌పాండే చేరిక ప్రాధాన్యం సంతరిం చుకుంది. కాంగ్రెస్‌లో సుదీర్ఘ కాలం పనిచేసిన ఆయన ఇప్పుడు బీఆర్ఎస్‌లో క్రియాశీలక పాత్ర పోషించేం దుకు సిద్ధమవుతున్నారు. జోగు రామన్న నాయకత్వంలో పనిచేస్తానని ఆయన ఇప్పటికే ప్రకటించారు. దీంతో సీనియర్ నాయకత్వం, కొత్తగా చేరిన నాయకుల మధ్య సమన్వయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు పార్టీ మార్పు పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భార్గవ్ దేశ్ పాండే చేరిక బీఆర్ఎస్‌కు ఎంతవరకు రాజకీయంగా ఉపయోగపడుతుందనేది భవిష్యత్తు పరిణామాలపై ఆధారపడి ఉంటుంది.

గులాబీ శ్రేణులకు కీలక పరీ క్ష

ఆదిలాబాద్‌లో ఆదివారం నిర్వహించనున్న రైతు గర్జన సభ బీఆర్ఎస్‌కు రాజకీ యంగా కీలకంగా మారింది. భార్గవ్ దేశ్‌పాండే చేరిక త ర్వాత జరుగుతున్న ప్రధాన బహిరంగ సభ కావడంతో జనసమీకరణ, కొత్త చేరిక లు, నాయకుల ఐక్యతపై ప్ర త్యేక ఆసక్తి నెలకొంది. కేటీ ఆర్ ప్రసంగంలో రైతు సమ స్యలతోపాటు జిల్లా రాజకీ య పరిస్థితులు, పార్టీ భవి ష్యత్తు కార్యాచరణపై ఎలాంటి ప్రకటనలు వెలువడ తాయో చూడాల్సి ఉంది. సభ విజయవంతమైతే గు లాబీ శ్రేణుల్లో ఉత్సాహం మరింత పెరిగే అవకాశముం ది. అయితే ఆ ఉత్సాహాన్ని గ్రామస్థాయి పార్టీ బలోపేతంగా మార్చుకోవడమే నాయకత్వం ముందున్న అసలుసవాలు. ఆదిలాబాద్ రాజకీయాల్లో కొత్త సమీకర ణాలకు ఈ సభ నాంది పలుకుతుందా అన్నది ఆసక్తి కరంగా మారింది.

గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపడతాం

పనులను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నాం

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 31 ,(ప్రజాజ్యోతి)రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు, భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు పలు జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో చేపట్టాలని సూచించారు. నూతన పుష్కర ఘాట్ల నిర్మాణం, పాత ఘాట్ల మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. భక్తులకు సురక్షిత తాగునీరు అందించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నిర్మాణ పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పుష్కర ప్రాంతాల్లో ఆకర్షణీయమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు సంబంధించి జిల్లాలో చేపడుతున్న పనులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనుల పురోగతిపై నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు. అన్ని పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేసేలా అధికారులకు స్పష్టమైన

ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. భక్తులకు సురక్షితమైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలంకరణతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌ఛార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల ఈఈలు అనిల్, సందీప్, తుకారాం, సీపీఓ గంగారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి రమణ, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగలు.. రెండు ఎద్దుల మృతి

ఎద్దుల బండిపై వెళ్తుండగా ప్రమాదం.. తండ్రీకొడుకులకు తప్పిన ప్రాణాపాయం

వ్యవసాయానికి ఆధారమైన మూగజీవాలను కోల్పోయిన రైతు కుటుంబం

విద్యుత్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు.. బాధితులకు పరిహారం అందించాలని విజ్ఞప్తి

రాజవొమ్మంగి : రాజవొమ్మంగిలో తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి రెండు ఎద్దులు మృతి చెందాయి. మరిచెట్ల దేవుడు కుమారుడు మరిచెట్ల శ్రీను, ఆయన కుమారుడు వెంకట మురళి కలిసి ఎద్దుల బండిపై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మార్గమధ్యంలో తెగిపడిన విద్యుత్ తీగలు తగలడంతో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. బండిపై ఉన్న తండ్రీకొడుకులు ప్రాణాలతో బయటపడ్డారు. వ్యవసాయ పనులకు ఆధారమైన రెండు ఎద్దులు కళ్లముందే మృతి చెందడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. విద్యుత్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు ప్రజలు, పశువులు సంచరించే మార్గంలో విద్యుత్ తీగలు తెగిపడి ఉండటం విద్యుత్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ ప్రమాదంలో రెండు మూగజీవాలు ప్రాణాలు కోల్పోగా, తండ్రీకొడుకులకు ప్రాణాపాయం తప్పింది.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

వ్యవసాయ పనులకు ఉపయోగపడే రెండు ఎద్దులు ఒకేసారి మృతి చెందడం బాధిత కుటుంబానికి ఆర్థికంగా నష్టం కలిగించింది. మృతి చెందిన ఎద్దుల విలువను పశుసంవర్ధక శాఖ అధికారులతో అంచనా వేయించి, నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు. ప్రమాదానికి కారణాలను గుర్తించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు

రాప్తాడు ఘటన.. హెచ్ ఎం, టీచర్ సస్పెండ్

అనంతపురం రాప్తాడు జడ్పీ హైస్కూల్లో విద్యార్థినులపై దాడి సంచలనంగా మారింది. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడంతో హెచ్‌ఎం, ఓ టీచర్ను సస్పెండ్ చేశారు. మరోవైపు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. భద్రతా లోపాలపై నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

నల్గొండ క్రాస్ రోడ్డులో సోహైల్ హోటల్ సీజ్

హైదరాబాద్ హైదరాబాద్‌లోని నల్గొండ క్రాస్ రోడ్డులో ఉన్న సోహైల్ హోటల్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈరోజు సాయంత్రం 4 గంటల నుంచి హోటల్‌లో తనిఖీలు నిర్వహించిన అధికారులు, ఆహార భద్రత ప్రమాణాల ఉల్లంఘనలు గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సోహైల్ హోటల్‌ను సీజ్ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు.. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకూడదని హోటల్ యాజమాన్యానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
అధికారుల చర్యలతో ప్రస్తుతం హోటల్ మూతపడింది..

ప్రశాంతంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ

తనిఖీ చేసిన రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మరియు తెనాలి మున్సిపాలిటీలలో నవంబరు 1వ తేదీన జరగనున్న పట్టణ స్థానిక ఎన్నికలకు సామాగ్రి పంపిణీ కార్యక్రమం శనివారం ప్రశాంతంగా సాగింది. గుంటూరులో ఆంధ్ర ముస్లిం కళాశాలలో, తెనాలిలో జె ఎం జె మహిళా కళాశాలలో పంపిణీ కార్యక్రమం జరిగింది. పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది సకాలంలో పంపిణీ కేంద్రానికి చేరుకొని తమ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన సామాగ్రిని తీసుకోవడం

సిరికొండ లో ఘనంగా ఏఐ టీయూసీ ఆవిర్భావ దినోత్సవం

సిరికొండ, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి) అదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో శనివారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావించి107 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. ఏ ఐ టీ యూసీ జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ కల్లెపల్లి గంగయ్య పా ల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. ఏఐటీ యూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, సిరికొండ మండల ఇన్చార్జి కల్లెపల్లి గంగయ్య తో పాటు అమాలి సంఘం నాయకులు చందు, సోముకినక, తొడసం నాగోరావు, అర్కనాగురావ్, హాలీం, మల్లేష్, రాము, పలువురు కార్మికులు పాల్గొన్నారు.మేస్త్రి కార్మికులు పాల్గొన్నారు.

డీజీపీ కార్యాలయంలో ఘనంగా వల్లభభాయ్ పటేల్ జయంతి

హైదరాబాద్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) కార్యక్రమాన్ని శనివారం డీజీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ (పిఅండ్ ఎల్) గజరావు భూపాల్ పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. మల్టీ జోన్-ఎ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి దేశ సమైక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం సంస్థానాల విలీనంలో కీలక పాత్ర పోషించి దేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ (అడ్మిన్) అన్యోన్య, పలువురు పోలీసు అధికారులు, సీఏవోలు, ఏవోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు లో మంత్రి నిమ్మల పరిశీలన

పాలకొల్లు ఆర్థాన్ తుఫాన్ నేపథ్యంలో పాలకొల్లులోని ఏఎంసి ఇండోర్, పూలపల్లి, అడవి పాలెం విద్యుత్ కేంద్రాలను మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ప్రస్తుత స్థితిలో నెలరోజులు పట్టే విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులు వారం రోజుల్లోనే జరిగేలా వేగవంతంగా జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. సీఎం చంద్రబాబు రి ఆదేశాలతో పెద్ద ఎత్తున మిషనరీతో పాటు, రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, తెలంగాణ, ఒరిస్సా, ఝార్ఖండ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి రాత్రింబవళ్లు నిరంతరంగా శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బంది తో మమేకమయ్యారు. వారిని అభినందించడం మరియు విద్యుత్ పునరుద్ధరణ పూర్తయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కూటమి నాయకులు గ్రామాలలో అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.

రాప్తాడు ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత

అమరావతి : రాప్తాడు ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. పదో తరగతి విద్యార్థినిపై దాడి ఘటన అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎస్పీకి తగిన సూచనలు ఇచ్చామని అన్నారు. ఈ ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారుర.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ..

సోన్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి): సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామానికి చెందిన పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కొరిపల్లి రాజిరెడ్డి (62) ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఆయన కుమారులను, కుటుంబ సభ్యులను నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వి. సత్యనారాయణ గౌడ్ శనివారం పరామర్శించారు.ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యం కల్పించారు. రాజిరెడ్డికి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన వెంట జఫ్రాపూర్ మాజీ సర్పంచ్ ప్రకాష్ రెడ్డి , మంజులాపూర్ పిఏసిఎస్ ఉపాధ్యక్షులు బర్మ గంగా దాస్ పిఏసిఎస్ డైరెక్టర్ రమేష్ రెడ్డి ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

గడువులోగా భూముల రీ సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 31 ,(ప్రజా జ్యోతి)ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణాపై చర్యలు, భూముల రీ సర్వే, ఇతర రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. జరిమానాలు విధించి, వాహనాలు జప్తు చేయాలన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకూడదన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణాలకు కేవలం టిజిఎండిసి లేదా మన ఇసుక వాహనం యాప్ ద్వారా మాత్రమే ఇసుక పొందాలని తెలిపారు.భూముల రీ సర్వే వివరాలను మండలాల వారీగా సమీక్షించారు. జిల్లాలో 19 మండలాలకు 21 సర్వే పరికరాలు (రోవర్లు) ఉన్నాయని, స్పష్టమైన ప్రణాళికలతో గడువులోగా రీ సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాకు మరిన్ని సర్వే యంత్రాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ప్రతి సర్వే సిబ్బందికి టోపీ, తాగునీరు, ఓఆర్ఎస్ పొట్లాలతో కూడిన కిట్ లను అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.